Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinater etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in

# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY CELL 9885624338
STOOP
TAILORS&TEXTILES
SUITING, SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRNAKA

సంపుటి: 3 సంచిక: 146, పేజీలు - 08

శుక్రవారం, ఆగష్టు 18, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# పోలీసుల కర్కశం





## మహిళాపై థర్డ్ డిగ్రీ

- రాత్రంతా మహిళ పీఎస్‌లో ఉంచి లాఠిలతో కొట్టారు
- సీపీ సీరియస్, ఇద్దరిపై వేటు
- నైట్ డ్యూటీలో ఉన్న అధికారి పై చర్యలు ఉండవా.?
- సస్పెండ్ కాదు ఉద్యోగం నుంచి శాశ్వతంగా తొలగించాలి





హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) "ఫ్రెండ్లీ పోలీస్" ఏదైనా అడిగితే పోలీసు బాసులు చెప్పే పదం దానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు కొంతమంది అధికారులు. వాళ్ళుకు నచ్చిన వాళ్ళకె ఫ్రెండ్లీ పోలీసులు. ఒకవేళ వాళ్లకు నచ్చకపోయినా, గట్టిగా మాట్లాడిన ఇంకే ఇతర కారణమైన సాధారణ ప్రజల పరిస్థితి అంతే ప్రత్యక్ష నరకం చూడాల్సిందే ఏదో ఒక కేసులో జైలు పాలు కావాల్సిందే అన్నట్లుగా మారింది కొంతమంది అధికారుల తీరు. ఎల్బీ నగర్ పోలీస్ స్టేషన్ లో దారుణం చోటు చేసుకుంది. మహిళను రాత్రంతా స్టేషన్ లో ఉంచి లాఠీలతో తీవ్రంగా కొట్టారని బాధితురాలు ఆరోపిస్తోంది. అలాగే తన శరీరంపై లాఠీతో కొట్టినట్లుగా ఉన్న గాయాలను కూడా చూపిస్తోంది. ఆగష్టు 15వ తేదీ రాత్రి 11 గంటల సమయంలో తాను ఇంటికి వెళ్తుండగా పోలీసులు వచ్చి వాహనంలో ఎక్కించుకొని పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లారని సెల్ ఫోన్ లాక్కొని చిత్ర హింసలకు గురి చేశారని ఆరోపించింది. బుధవారం ఉదయం తనను ఇంటికి పంపించినట్లు చెప్పింది. అయితే ఆమె చేస్తున్న ఆరోపణలు అన్నీ నిజం కాదని ఎల్బీ నగర్ ఇన్ స్పెక్టర్ తెలిపారు. మీర్ పేట నంది హిల్స్ లో బాధితురాలు నివాసం ఉంటుండగా ఆమెతో పాటు ఆమె బంధువులు అందరూ పోలీస్టేషన్ లో ఆందోళనకు దిగారు. ఎల్బీ నగర్ జంక్షన్ వద్ద ముగ్గురు మహిళలు పబ్లిక్ న్యూసెన్స్ చేస్తున్నారని సమాచారం వచ్చిందని ఎల్బీ నగర్ డీసీపీ సాయిశ్రీ తెలిపారు. 16వ తేదీ తెల్లవారుజామున పోలీస్ స్టేషన్ కు తీసుకు వచ్చామని ఐపీసీ - 209 సెక్షన్ కింది కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామన్నారు. ఒక మహిళపై పోలీసులు దాడి చేశారని కుటుంబ సభ్యులు ఆరోపించారని బాధితురాలితో మాట్లాడి వివరాలు సేకరించిన తర్వాత తప్పుగా తేలితే దోషులపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

### ఇద్దరు పోలీసుల సస్పెండ్

ఈ కేసులో రాచకొండ సీపీ చౌహాన్ స్పందించారు. ఈ ఘటనకు సంబంధించి ఇద్దరు పోలీసులపై వేటు వేశామని చెప్పారు. మహిళపై దాడికి పాల్పడ్డ హెడ్ కానిస్టేబుల్ శివ శంకర్, మహిళా కానిస్టేబుల్ సుమలతను సస్పెండ్ చేస్తూ సీపీ చౌహాన్ ఆదేశించారు. మహిళపై దాడి ఘటనపై విచారణ చేసి నివేదిక తెప్పించుకున్న సీపీ ఇద్దరు పోలీసులను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

### ఇద్దరినీ టర్మినేట్ చేయండి

ఒక మహిళను రాత్రంతా పోలీస్ స్టేషన్ లో ఉంచి ఆమెపై ఇష్ట రాజ్యాంగ లాఠీలతో కొట్టి పోలీసు వ్యవస్థకు చెడ్డ పేరు తెచ్చిన సంబంధిత అధికారులు, సిబ్బందిని వెంటనే ఉద్యోగం నుండి శాశ్వతంగా తొలగించాలని మహిళా సంఘాల నాయకురాలు డిమాండ్ చేస్తున్నారు. ఆ రోజు నైట్ డ్యూటీ లో ఉన్న అధికారి పై కూడా చర్యలు తీసుకోవలసి ఉంటుందని వాళ్ళని వదిలేసి కేవలం కిందిస్థాయి కానిస్టేబుల్ లపై చర్యలు తీసుకోవడం సరైనది కాదని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# తీర్పుల్లో మహిళలపై ఈ పదాలు వాడొద్దు

## - జడ్జీలకు సుప్రీంకోర్టు హెచ్చరిక



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** న్యాయస్థానాల్లో పలు కేసుల్లో న్యాయమూర్తులు ఇస్తున్న ఆదేశాలు, తీర్పుల్లో మహిళలపై అనుచిత పద ప్రయోగాలు దొర్లుతుండటంపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. వీటిని నియంత్రించేందుకు న్యాయమూర్తులకు ప్రత్యేక హ్యాండ్ బుక్ విడుదల చేసింది. ఇందులో జడ్జీలు తమ తీర్పుల్లో, ఆదేశాల్లో మహిళలను ఉద్దేశించి ఏయో పద ప్రయోగాలు చేయకూడదో సూచించింది. వీటిని న్యాయమూర్తులు తప్పనిసరిగా పాటించాలని సుప్రీంకోర్టు ఛీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ ఆదేశించారు. చట్టపరమైన ప్రక్రియల్లో లింగపరమైన సున్నితత్వాన్ని

6లో ▶

# ఏపీ ఉన్నత విద్యలో గేమ్ ఛేంజర్

## - ఆన్ లైన్ కోర్సుల సంస్థ ఎడెక్స్ తో సర్కార్ కీలక ఒప్పందం



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో భారీ ఎత్తున విద్యాసంస్కరణలను అమలు చేస్తున్న ప్రభుత్వం ఇందులో భాగంగా మరో కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ఉన్నతవిద్యలో విద్యార్థులకు ప్రపంచస్థాయి కోర్సులు అందించే లక్ష్యంతో ప్రముఖ ఆన్ లైన్ కోర్సుల సంస్థ ఎడెక్స్ తో కీలక ఒప్పందం చేసుకుంది. దీంతో హార్వర్డ్, ఎంఐటీ, ఆక్స్‌ఫర్డ్, క్రేంబ్రిడ్జి సహా పలు ప్రపంచ అత్యుత్తమ వర్సిటీల నుంచి సంయుక్త సర్టిఫికెట్లు అందించేందుకు వీలు కలగబోతోంది. ఏపీ ఉన్నత విద్యారంగంలో ఇది గేమ్ ఛేంజర్ అవుతుందని సీఎం జగన్ వెల్లడించారు. ఉన్నతవిద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు ఉచితంగా అంతర్జాతీయ కోర్సులు అందించే లక్ష్యంతో ప్రభుత్వం ఈ ఒప్పందం చేసుకుంది. విఖ్యాత విశ్వవిద్యాలయాలు హార్వర్డ్, మసాచుసెట్స్

6లో ▶

# టీఎస్ఆర్టీసీ విలీనంలో బిగ్ ట్విస్ట్



- టీఎస్ ఆర్టీసీ విలీనం అంశంలో గవర్నర్ మరో ట్విస్ట్
- బిల్లును న్యాయశాఖకు పంపించిన గవర్నర్ తమిళిసై
- తన సందేహాలపై క్లారిటీ కోరిన తమిళిసై


హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) టీఎస్ఆర్టీసీ విలీనం అంశంలో మొదటి నుంటి ట్విస్టుల మీద ట్విస్టులు చోటుచేసుకుంటున్నాయి. ఈ బిల్లు పలు నాటకీయ పరిణామాల మధ్య అసెంబ్లీకి చేరుకుని పాస్ అయ్యింది ఇక విలీనమే తరువాయి అనుకునే సమయంలో గవర్నర్ తమిళిసై మరో బిగ్ ట్విస్ట్ ఇచ్చారు. బిల్లుపై న్యాయ సలహా కోరారు. బిల్లు విషయంలో ఉన్న తన అనుమానాలను నివృత్తి చేసుకునేందుకు బిల్లును న్యాయశాఖకు పంపించారు గవర్నర్.

6లో ▶

# గెలుపుపై ఎవరిలెక్కలు వారివే

## - ప్రధాన పార్టీల ప్రయాసలు

- వ్యూహ ప్రతివ్యూహాలలో నిమగ్నమైన ప్రధాన పార్టీలు
- హ్యాట్రిక్ విజయమంటు బింకాలు పోతున్న గులాబీ పార్టీలో లోలోన గుబులు
- ఓటమి భయంతోనే పథకాలతోపాటు తెరమీదికి కొత్త తైలాలు
- సర్వేల ప్రకారమే సీట్ల అనే నినాధంతో ముందుకు సాగుతున్న కాంగ్రెస్
- ఇప్పటికే పలు సర్వేలు
- ఆధిష్టానం చేతిలో సునీల్ కనుగోలు ప్రధాన సర్వే రిపోర్టు
- సునాయసంగా 41 స్థానాల్లో, కొద్దిగా శ్రమిస్తే మరో 42 స్థానాలలో గెలిచే అవకాశాలు
- డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పాటుపై పూర్తి దీమాగా కమలం పార్టీ
- చాప కింద నీరులా క్రమంగా విస్తరిస్తు ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తున్న కమలనాథులు
- కేంద్ర నాయకుల పర్యటనలతో క్యాడర్ లో ఉత్సాహం నింపే వ్యూహాలకు పదును




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఎన్నికలు దగ్గర పడుతున్నకొద్ది రాష్ట్రంలో రాజకీయ చదరంగం రసవత్తరంగా మారుచుంది. అన్ని రాజకీయ పార్టీలు గెలుపుపై దీమా వ్యక్తం చేసున్నాయి. ఈ నేపద్యంలోనే హ్యాట్రిక్ విజయం ఖాయమంటు బీఆర్ఎస్, అధికారం హస్తగతం అవుతుందని కాంగ్రెస్, డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడడం పక్కా అంటు బీజేపీలు ఎవరికి వారే వచ్చే ఎన్నికలో విజయంపై గట్టి నమ్మకాన్ని ప్రదర్శిస్తున్నారు ఎన్నికలకు ఇంకా మూడు నెలల సమయం ఉన్నప్పటికి రాష్ట్రంలో ఎన్నికల వేడి

6లో ▶

# ఎట్టి పరిస్థితుల్లోనూ జగన్‌కు మరో చాన్స్ ఇవ్వొద్దు

- అంబేద్కర్ కోనసీమ జిల్లాలో చంద్రబాబు పర్యటన
- రావులపాలెంలో భారీ బహిరంగ సభ
- జగన్ మనిషా, మృగమా అంటూ నిప్పులు చెరిగిన చంద్రబాబు
- ఏపీ ప్రజలు తిరగబడాల్సిన సమయం వచ్చిందని పిలుపునిచ్చిన టీడీపీ అధినేత

6లో ▶




# చంద్రయాన్-3లో కీలక ఘట్టం విజయవంతం

## - 23న జాబిల్లిని తాకనున్న స్పేస్ క్రాఫ్ట్

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) చంద్రయాన్-3 ప్రాజెక్టులో మరో కీలక ఘట్టం విజయవంతంగా పూర్తయింది. బుధవారం చంద్రుడికి దగ్గరగా ఉండే 153 %*% 163 కిలోమీటర్ల కక్ష్యలోకి ప్రవేశించిన చంద్రయాన్-3 మిషన్ లో భాగంగా గురువారం ప్రొపల్షన్ మాడ్యూల్ నుంచి ల్యాండర్ విడిపోయింది. గురువారం

6లో ▶



# కాంగ్రెస్‌తో వెళ్లడం అంటే కుక్కను పట్టుకొని గోదారిని ఈదడం లాంటిదే

- మళ్లీ బీఆర్ఎస్ లో చేరిన తెల్లం వెంకటరావు
- వెంకటరావు భవిష్యత్తుకు భరోసా మాదన్న కేటీఆర్
- రానున్న రోజుల్లో భద్రాచలంను అభివృద్ధి చేస్తామన్న కేటీఆర్
- మళ్లీ గెలిచేది బీఆర్ఎస్ అని ధీమా

6లో ▶



# వారిని హేళన చేస్తే కఠినంగా వ్యవహరిస్తాం

- విశాఖ జనవాణి కార్యక్రమంలో దివ్యాంగులతో పవన్ భేటీ
- వారిలో అపరమితమైన ప్రతిభ దాగి ఉందన్న జనసేనాని
- ఉద్యోగ, ఉపాధి, వ్యాపార అవకాశాలు కల్పిస్తే ఉన్నతస్థాయికి వెళ్తారని వ్యాఖ్య
- జనసేన ప్రభుత్వం వచ్చాక దివ్యాంగులను గుండెల్లో పెట్టుకుంటామన్న పవన్

విశాఖపట్నం (ప్రశ్న న్యూస్) దివ్యాంగులను హేళన చేసేవారిపై కఠినంగా

6లో ▶



# సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని విజయవంతం చేయండి

## కొల్చారం మండలం గౌడ సంఘం అధ్యక్షులు వెంకట్ గౌడ్



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) కోల్చారం నుండి మెదక్ వరకు బైక్ ర్యాలీలో ప్రతి ఒక్కరు పాల్గొనగలరు నాయిని వెంకట్ గౌడ్ కొల్చారం మండల గౌడ సంఘం అధ్యక్షులు బహుజన విప్లవ వీరుడు, బడుగు బలహీన వర్గాల పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని విజయవంతం చేయాలని కొల్చారం మండల గౌడ సంఘం అధ్యక్షుడు నాయిని వెంకట్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుక్రవారం నాడు ఉదయం 10 గంటలకు మండల కేంద్రమైన కొల్చారంలో పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, మెదక్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. కొల్చారం మండలంలోని గౌడ సంఘం యువకులు మరియు పాపన్న అభిమానులు బైక్ ర్యాలీలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వెంకట్ గౌడ్ కోరారు.

# ఆయుర్వేద వైద్య శిబిరం



**ధర్పల్లి(ప్రశ్న న్యూస్)** తెలంగాణ ప్రభుత్వం ఆయుర్వేద విభాగం వారి ఆధ్వర్యంలో వైద్య శిబిరం గురువారం దమన్నపెట్ గ్రామంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ కొండ చంద్రశేఖర్ వచ్చి ఆయుర్వేద శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయుర్వేద కరదీపికను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయుర్వేద వైద్యులు. డాక్టర్ వై.మాధవి గ్రామంలో ని 105 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, వారికి కావాల్సిన మందులు ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ కార్తీక్, వైద్య సిబ్బంది ఫార్మసిస్ట్ లు దోర్నాల మురళి,యం.ధనలక్ష్మి అంగన్వాడి కార్యకర్త, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏది కావాలన్నా అడగండి మంజూరు చేయించుకుందాం

## : ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్



**ధర్పల్లి(ప్రశ్న న్యూస్)** నిజాంబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించిన టిఎస్ఆర్టిసి చైర్మన్, నిజాంబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సిరికొండ సందర్శించడానికి వెళ్తూ ధర్పల్లి లో ఎంపీడిఓ కార్యాలయంలో కొద్దిసేపు సేద తీర్చుకున్నారు.ఎంపీపీ నల్లసారిక హనుమంత్ రెడ్డి ఆయనకు స్వాగతం పలికి ఎంపీడీవో కార్యాలయం తీసుకెళ్లారు. చాయ్ బిస్కెట్ తీసుకున్న తర్వాత ఎంపీపీ నల్ల సారిక హనుమంతు రెడ్డి కొన్ని అభివృద్ధి పనులు అవసరం ఉన్నాయన్న మాకు మంజూరు చేయించాలని ఆమె కోరారు. మీ కోరికలన్నీ సమంజసమే వాటిని మంజూరు ఇచ్చి మాట్లాడుదామని అన్నారు.

# కొల్చారం నూతన ఎస్సై మహమ్మద్ గౌస్ ను సన్మానించిన కిష్టాపూర్ నాయకులు



కొల్చారం మండలం కిష్టాపూర్ గ్రామ నాయకులు గురువారం నాడు కొల్చారం మండలం నూతన ఎస్సై మహమ్మద్ గౌస్ ను మరియు ఏఎస్ఐ తారా సింగ్ లను మర్యాదపూర్వక కలిసి శాలువతో పూలమాలతో ఘనంగా సత్కరించిన కిష్టాపూర్ నాయకులు ఈ సందర్భంగా ఎస్సై మమ్మద్ గౌస్ మాట్లాడుతూ శాంతి భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని వారిని కోరారు రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ నియమ నిబంధనలు పాటించాలని వారికి తెలిపారు ఈ కార్యక్రమంలో కరే నారాయణ , అక్కే రవి , వరిగుంతం నాగరాజు, అరికెల మహేందర్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

## జిల్లా యువ నాయకులు రవితేజ రెడ్డి



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )** కొల్చారం మండలం పైతర గ్రామానికి చెందిన యువ నాయకుడు యంగ్ అండ్ డైనమిక్ లీడర్ రవితేజ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం నాడు ఎమ్మెల్సీ శేర్ సుభాష్ రెడ్డి జన్మదిన సందర్భంగా వారిని కలిసి శాలువాతో పూలమాలతో ఘనంగా సత్కరించి వారికి శుభకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని వారు కోరుకున్నారు ఈ జన్మదిన కార్యక్రమంలో మెదక్ జిల్లా యువజన నాయకుడు రవితేజ రెడ్డి, పాపన్నపేట ఎంపీపీ ప్రశాంత్ రెడ్డి , కొల్చారం మండలం కురుమ సంఘం మండలాధ్యక్షుడు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# పాపన్నపేట మండల కాంగ్రెస్ కమిటీ మైనారిటీ అధ్యక్షునిగా అఫ్సర్

## అభినందించిన పిసిసి నేతలు మ్యాడం బాలకృష్ణ సుప్రభాత రావు



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** పాపన్నపేట మండల కాంగ్రెస్ కమిటీ మైనారిటీ అధ్యక్షునిగా కొడపాక కు చెందిన అప్సర్ ఎన్నిక అయ్యారు. ఈ మేరకు జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ మజర్ ఉత్తర్వులు జారీ చేశారు. అప్సర్ పాపన్నపేట మండలంలో సీనియర్ కాంగ్రెస్ నేతగా ప్రజలందరికీ సుపరిచితుడు. అప్సర్ నియామకం పట్ల పిసిసి నేతలు మ్యాడమ్ బాలకృష్ణ,సుప్రభాత రావు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి పాపన్నపేట మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ పంతులు భూమన్న, మెదక్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ సల్మాన్ మెదక్ మండలం ఓబీసీ సెల్ అధ్యక్షులు కమ్మరి మురళి,తదితరులు పాల్గొన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు లక్ష్యంగా పనిచేయాలని అఫ్సర్ కి వారు తెలియజేసారు.

# అంగన్వాడి నిర్వహణ హస్తావ్యస్తం కార్పొరేటర్ శ్రావణ్

## అందుబాటులో ఉండని టీచర్లు పిల్లలకు అందని గుడ్లు

## ఏసి గదులకే పరిమితమైన ఉన్నత అధికారులు



**మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్)** భగత్ సింగ్ నగర్ లో అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్, అంగన్వాడి టీచర్లు లేకపోవడం, మహిళలకు ఇస్తున్నటువంటి సామాన్లు, పప్పు దినుసులు, గుడ్లు తదితర వస్తువులు లబ్ధిదారులకు దక్కకపోవడంతో మల్కాజ్గిరి కార్పొరేటర్ కి పలు ఫిర్యాదులు రావడంతో తనిఖీ చేపట్టడం జరిగింది. అంగన్వాడీ పరిస్థితుల పైన చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ స్వాతి కి, ఇంచార్జ్ కీర్తి కి ఫోన్ లో సంప్రదించి పరిస్థితుల పైన సరైన చర్యలు తీసుకోవాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంతోష్,నందు, మురళి స్థానికులు పాల్గొన్నారు.

# భాజపా ఆధ్వర్యంలో రాస్తారోకో

## తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని

## తాహశీల్దార్ కార్యాలయం ముట్టడి



ఎల్లారెడ్డిపేట (ప్రశ్న న్యూస్) బీర్ఎస్ పార్టీ ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ ఎల్లారెడ్డిపేట మండల శాఖ అధ్యక్షుడు పొన్నాల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో రాస్తారోకో, తాహశీల్దార్ కార్యాలయం ముట్టడి చేసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డ బోయిన గోపి, మండల అధ్యక్షుడు పొన్నాల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు అర్హులైన నిరుద్యోగులందరికీ నిరుద్యోగ భృతి చెల్లించాలని, నిరుపేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ వెంటనే ఇవ్వాలని, కొత్త రేషన్ కార్డులు వెంటనే మంజూరు చేయాలని రైతులకు ఉచిత ఎరువుల హామీని తక్షణమే నెరవేర్చాలని దళితులందరికీ మూడెకరాల భూమి, దళిత బంధు అందరికీ పంపిణీ చేయాలని గిరిజన బందు పథకాన్ని పంపిణీ చెయ్యాలన్నారు. అందరికీ బీసీ బందు ఇవ్వాలి పోడు భూముల సమస్యను పరిష్కరించి అందరికీ పట్టాలు అందించాలి బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి ఈ తెలంగాణ ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది. ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని లేనిచో బీఆర్ఎస్ గడిలపాలనను అవినీతి పాలన ను అంతం చేస్తారని అన్నారు. రాబోయే ఎన్నికలలో సిరిసిల్లలో కాషాయ జెండా ఎగర వేస్తామని దిమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్ రెడ్డి, నెవూరి దేవేందర్ రెడ్డి, చందుపట్ల రాజిరెడ్డి, కోనేటి సాయిలు జిల్లా నాయకులు మండల నాయకులు, వివిధ మోర్చా అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ 'వర్సిటీలో సెప్టెంబర్ 21న గురజాడ జాతీయ సదస్సు

**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)**తెలుగుశాఖ,మానవీ యశాస్త్రాల విభాగం, హైదరాబాదు విశ్వవిద్యాలయం,గురజాడ ఫౌండేషన్,అమెరికా వారి సంయుక్త నిర్వహణలోమహాకవి గురజాడ అప్పారావు జీవితం,రచనలపై సెప్టెంబర్ 21 న జాతీయ సదస్సు నిర్వహిస్తున్నారు.మహాకవి గురజాడ అప్పారావు జీవితం,రచనలపై లోతైన పరిశోధన పత్రాలను ఆహ్వానిస్తున్నమని తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు,ఆచార్య కొవ్వలి గోపాలకృష్ణ,ఆచార్య పమ్మి పవన్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.సదస్సు హైబ్రిడ్ మోడ్ లో జరుగుతుందని ఈ సదస్సులో యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ వైస్ ఛాన్సలర్ ఆచార్య బి.జె.రావు,ప్రొఫెసర్ వైస్ ఛాన్సలర్ ఆచార్య ఆర్.ఎస్.సర్రాజు, ఢిల్లీ విశ్వవిద్యాలయం ఆచార్యులు ఏల్చూరి మురళీధరరావు, కేంద్ర సాహిత్య అకాడమీ తెలుగు విభాగం కన్వీనర్ ఆచార్య సి.మృణాళిని, డీన్, స్కూల్ ఆఫ్ హ్యూమానిటిస్ డీన్ ఆచార్య వి.కృష్ణ తదితరులు అతిథులుగా పాల్గొంటారని వారు వెల్లడించారు.

# గృహాలక్ష్మి అంటూ బూటకపు హామీలు

## - టీపిసిసి అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** తెలంగాణాలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తప్పదని గ్రహించింది. ఓటమి భయంతోనే కొత్త కొత్త పథకాల పేరుతో మరోసారి ప్రజలను మోసం చేసేందుకు సిద్ధమవుతోంది. మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకు గృహలక్ష్మి పథకాన్ని తీసికొచ్చి మరో ప్రలోభానికి తెరతీసింది. ప్రతి అసెంబ్లీలో వేలాది మంది దగ్గర దరఖాస్తులు తీసుకుంది. ఈ ఎన్నికల వేళ ఏదో నామమాత్రపు మందికి ఆశచూపి ఓట్లు కొల్లగొట్టాలని ప్లాన్ వేసింది. ఇంటి స్థలం ఉన్న వారు మాత్రమే అర్హులైన ఈ పథకానికి ఆశావహులు మాత్రం పెద్ద సంఖ్యలో ఉన్నారు. మరి సొంత స్థలం లేని వారి పరిస్థితి ఏమిటి?? ఇప్పటికే సొంత ఇళ్ల స్థలాలు లేనివారికి డబుల్ బెడఉరూం ఇల్లు ఇస్తామన్న హామీ కలగానే మిగిలింది.పేదల సొంతింటి కలను సాకారం చేస్తామని చెబుతున్న ప్రభుత్వం, వారికి ఇచ్చే మూడు లక్షల రూపాయలు కూడా విడతలవారీగా అంటే .. ఆ ఇంటి బేస్ మెంట్ నిర్మిస్తే ఒక లక్ష రూపాయలు, ఆ తర్వాత స్లాబ్ స్టేజ్ లో మరో లక్ష, ఇళ్లు మొత్తం పూర్తయ్యాక మరో లక్ష రూపాయలు ఇస్తామని చెప్పింది.. ఇది ఎన్నికల జిమ్మిక్కులు కాకమరేమిటి అని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏంటంటే, అధికారులు గృహలక్ష్మి దరఖాస్తుదారులకు కనీసం అప్లికేషన్ తీసుకున్నట్లు రసీదు కూడా ఇవ్వడం లేదు. తాము గృహలక్ష్మి పథకం కింద అప్లికేషన్ పెట్టుకున్నామని చెప్పడానికి ఎలాంటి ఆధారం లేకుండా చేస్తున్నారు. దీన్ని బట్టి లబ్ధిదారుల ఎంపిక అర్హతను బట్టి కాకుండా, స్థానిక బీఆర్ఎస్ నేతలే ఎవరికి గృహాలక్షి యివ్వాలో డిసైడ్ చేస్తారన్నమాట. అంటే దళిత బంధు లో కమిషన్లు మింగినట్లు ఇక్కడ కూడా లబ్దిదారులు బీఆర్ఎస్ నేతలకు చేయి తడపాలన్నమాట. ఇప్పటికే దళిత బంధు పథకం ప్రవేశపెట్టి కొన్ని వేల కోట్ల రూపాయల స్క్యామ్కు తెరలేపింది బీఆర్ఎస్ ప్రభుత్వం. మరోవైపు, బీసీ బంధు పథకం పేరుతో బీసీలకు గాలం వేసే ప్రయత్నం చేసింది. బీసీ బంధు అర్హులకు ఇంతవరకు డబ్బు అందలేదు. అంతేకాదు, మైనార్టీలకు ఒక లక్ష చొప్పున ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించింది. కానీ. అదీ అమలుకు నోచుకోలేదు.అసలే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దివాళా తీసే స్థితిలో ఉంటే, ఈ పథకాలను ఎలా అమలు చేస్తుంది..? వాటికి నిధులను ఎక్కడి నుంచి తెస్తుందనేది కేసీఆర్ సారుకే తెలియాలి. అందుకే.. ఎన్నికల వేళ ప్రజలను మభ్యపెట్టేందుకు కులాలు, వర్గాల వారీగా గాలం వేసేందుకు కొత్త కొత్త పథకాలు ప్రకటించి ఓట్లకు గాలం వేసే జిమ్మిక్కులు చేస్తుంది కేసీఆర్ ప్రభుత్వం. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పటి వరకు ఒక్క పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసిన దాఖలాలు లేవు. ఏ పథకం ప్రవేశపెట్టినా.. అందులో స్క్యామ్ చేయడం బీఆర్ఎస్ ప్రభుత్వానికి వెన్నతో పెట్టిన విద్య. కాళేశ్వరం ప్రాజెక్ట్ సహా పలు ప్రాజెక్ట్ లలో కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారు బీఆర్ఎస్ నేతలు. ఇప్పటికే మంత్రులు, నేతలు ఇలా అందరిపై అవినీతి ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో, వాటిని కప్పిపుచ్చుకునేందుకు ఏమేం చేయాలో అన్ని రకాల అస్త్రాలను ప్రజలపై ప్రయోగిస్తోంది కేసీఆర్ ప్రభుత్వం.ఎన్నికలు సమీపిస్తుండటంతో ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను పోగొట్టుకునేందుకు కొత్త పథకాల పేరుతో నాటకాలకు తెర లేపుతోంది కేసీఆర్ ప్రభుత్వం. ఓటర్లను వర్గాలుగా విభజించి.. ఆయా వర్గాల వారి శ్రేయస్సుకు పథకాలు ప్రవేశపెట్టినట్లు ప్రకటించి. బీఆర్ఎస్ పార్టీలో నేతలకు, వారి అనుచరులు, కార్యకర్తల కుటుంబాలకు లబ్ది చేకూరుస్తున్నారు తప్ప. సాధారణ ప్రజానీకానికి మేలు చేసే ఉద్దేశ్యం మాత్రం లేదనేది స్పష్టమవుతోంది.ప్రజలు కూడా అన్ని గమనిస్తున్నారు, కేసీఆర్ చెబుతున్న కల్లబొల్లి మాటలు తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. గత పదేళ్లుగా కేసీఆర్ కుటుంబ మాటల గారడీ వాళ్లకేం కొత్త కాదు. వారి ఉత్తుత్తి పథకాలకు, ఓట్ల కోసం చేసే జిమ్మిక్కులకు జనం మోసపోతారంటే పొరపాటే. ఏదేమైనా ఈసారి బీఆర్ఎస్ పార్టీని ఇంటికి పంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు.

# తెలంగాణా రాష్ట్ర విశ్వబ్రాహ్మణ జర్నలిస్ట్స్ అసోసియేషన్

## విశ్వబ్రహ్మణ జర్నలిస్టులు సంఘటితంగా ఉండాలి

## - ఎం.ఎన్.చారి



కాప్రా (ప్రశ్నన్యూస్) విశ్వబ్రహ్మణులు సంఘటితంగా హక్కుల సాధన కొసం ముందుకు రావాలని తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ఎం,ఎన్ చారీ అన్నారు. గురువారం మేడ్చల్ జిల్లా విశ్వబ్రహ్మణ జర్నలిస్టుల సన్నాహక సమావేశాన్ని రాష్ట్ర అధ్యక్షులు తూములూరి సత్యనారాయణ ఆదేశాల మేరకు ఉల్లోజు శ్రీనివాసా చారి అధ్యక్షతన కాప్రా ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా కాప్రా, మల్కాజిగిరి మండల కమిటీ అధ్యక్షులను, కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా కొడపర్తి సదాచారీ, ఉపాధ్యక్షులుగా కందారం సదానందచారీలను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో వంగల శ్రీనివాస్ చారీ, ఆకారపు నట్రాజ్, గుడిపల్లి సోమయ్యచారీ, ఎర్రోజు సత్యనారాయణ,సాతెల్లి చంద్రమౌళిచారీలు పాల్గోన్నారు. విశ్వబ్రహ్మణులు అన్ని రంగాల్లో రాణించేందుకు సంఘటితం కావాలని సంఘం సభ్యులు కొరారు.విశ్వబ్రహ్మణ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా- సదాచారీ కాప్రా ,మల్కాజిగిరి మండల విశ్వబ్రహ్మణ జర్నలిస్టు సంఘానికి నిర్విరామంగా కృషి చేస్తామని మండల అధ్యక్షులు కొడపర్తి సదాచారీ, సదానందచారీలు తెలిపారు. తమపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాష్ట్ర,జిల్లా స్థాయి పెద్దల ఆదేశాలకు అనుగునంగా ఉంటూ తొటి మిత్రుల సహాయ, సహాకారంతో సంఘం అభ్యున్నతి కొసం ఆహర్నిశలు పనిచేస్తామన్నారు.

# అన్ని కులస్తులకు దళితుబంధి ఇవ్వాలి..!!

## నర్సాపూర్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేశం గౌడ్



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)**కెసిఆర్ ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాలుగా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వకుండా, దళితులకు మూడెకరాల భూమి ఇవ్వకుండా, దళిత బంధు, బీసీ బందు, గౌడు సోదరులకు గౌడు బందు ఇవ్వాలని, ఇంటికొక ఉద్యోగం ఇవ్వకుండా ప్రజలను మోసం చేసినందుకు ఈరోజు నర్సాపూర్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ వాల్దాస్ మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పాపగారి రమేష్ గౌడ్ , రాష్ట్ర బిజెపి నాయకులు రఘువీర్ రెడ్డి , నర్సాపూర్ మున్సిపల్ కౌన్సిలర్ గోడ రాజేందర్ , ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గుండం శంకర్ , ఓబీసీ మోర్చా నాయకులు నాగేష్ , కుమార్, రామచందర్, ఎల్లం , మల్లేష్ , నవీన్ , నర్సాపూర్ మండల్ బీజేవైఎం అధ్యక్షులు అనిల్ , నర్సాపూర్ పట్టణ బీజేవైఎం అధ్యక్షులు ప్రేమ్ కుమార్, బీజేవైఎం నాయకులు శ్యామ్, రాజేష్, బిజెపి నాయకులు పాల్గొన్నారు .

# సంపాదకీయం

## పార్లమెంట్ బరిలోకి మరో గాంధీ...

2024 సార్వత్రిక ఎన్నికల రణరంగంలో ప్రియాంక గాంధీ అడుగుపెడతారని పార్టీ కార్యకర్తలు ఆశిస్తున్నారు. వయోభారం, అనారోగ్యం కారణాలతో ఈసారి ఎన్నికల బరికి సోనియా దూరంగా ఉంటారని చర్చ జరుగుతున్న నేపథ్యంలో ప్రియాంక ఆరంగేట్రంపై వస్తున్న వార్తలు సర్వత్రా ఆసక్తి కల్గిస్తున్నాయి. నానమ్మ ఇందిరా గాంధీ పోలికలను పుణికిపుచ్చుకున్న ప్రియాంక గాంధీ..ఎన్నికల్లో పోటీ చేయాడనికి ప్రియాంకకు అన్ని అర్హతలు, అనుభవం ఉందంటూ ఆమె భర్త రాబర్ట్ వాద్రా చేసిన వ్యాఖ్యలే ఈ తాజా చర్చకు ఊతమిచ్చాయి. ఇన్నాళ్లుగా అటు తల్లి సోనియా గాంధీకి, ఇటు సోదరుడు రాహుల్ గాంధీకి చేదోడువాదోడుగా నిలుస్తూ.. ఎన్నికల వేళ ఆ ఇద్దరి తరఫున ప్రచారం చేస్తూ వచ్చిన ప్రియాంక గాంధీ.. ప్రియాంక గాంధీ ఎన్నికల్లో పోటీపై 2019లోనే పెద్ద చర్చ జరిగింది. వారణాసి నియోజకవర్గంలో బరిలోకి దిగి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకే సవాల్ విసురుతారని కూడా కథనాలు వెలువడ్డాయి. పార్టీ ఆదేశిస్తే తప్పకుండా ఎన్నకల్లో పోటీ చేస్తానంటూ 2019 ఎన్నికల ప్రచారం సందర్భంగా అమేథీలో ఆమె వ్యాఖ్యానించారు. కానీ ఆమె కేవలం పార్టీ తరఫున ఎన్నికల ప్రచారానికి మాత్రమే పరిమితమయ్యారు. పక్కపక్కనే ఉన్న రాయ్‌బరేలి, అమేథీ నియోజకవర్గాల్లో తల్లీకొడుకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ 2004 నుంచి వరుసగా గెలుస్తూ వచ్చారు. అయితే 2019లో రాహుల్ గాంధీ అమేథీలో ఓటమిపాలయ్యారు. దక్షిణాదిన పార్టీకి ఊపు తేవాలన్న ఉద్దేశంతో కేరళలోని వాయనాడ్ స్థానం కూడా పోటీ చేయడం వల్ల ఆ స్థానంలో గెలుపొంది పార్లమెంటులోకి అడుగు పెట్టారు. తద్వారా లోక్‌సభలో ఇద్దరు గాంధీలు (సోనియా, రాహుల్) ప్రతిపక్షంలో కీలక పాత్ర పోషిస్తూ వచ్చారు. ఈసారి సోనియా గాంధీ లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉంటారని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఈ తరుణంలో ఆమె స్థానంలో కుమార్తె ప్రియాంక ఎన్నికల రణక్షేత్రంలోకి అడుగుపెట్టాలంటూ పార్టీ నేతలు, కార్యకర్తల నుంచి తీవ్రమైన డిమాండ్ ఉంది. ఆరోగ్యం సహకరిస్తే సోనియా గాంధీని పెద్దల సభ (రాజ్యసభ)కైనా పంపించవచ్చని, ప్రియాంక పోటీ చేస్తే కాంగ్రెస్ క్రేజ్ మరింత పెరుగుతుందని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి.రాజకీయాల్లో పలుకుపడి కల్గిన కుటుంబం నుంచి ఒకరి కంటే ఎక్కువ మంది ఉన్నారంటే.. పవర్ సెంటర్లకు ఆస్కారం ఏర్పడుతుంది. కాంగ్రెస్‌లో సోనియా గాంధీ 2019 వరకు క్రియాశీలంగా వ్యవహరిస్తూ పార్టీలో, గాంధీ పరివారంలో పవర్ సెంటర్‌గా నిలిచారు. 2019 ఎన్నికల సమయంలో బాధ్యతలు రాహుల్ గాంధీకి అప్పగించినప్పటికీ.. పూర్తి స్వేచ్ఛ ఇవ్వలేదన్న కథనాలు వచ్చాయి. యువ నాయకత్వాన్ని ప్రోత్సహించాలన్న తన ఆలోచనలను దశాబ్దాలుగా పార్టీలో పాతుకుపోయిన పాతతరం నేతలు అమలు చేయనీయలేదని రాహుల్ అసంతృప్తి వ్యక్తం చేసినట్టు తెలిసింది. పార్టీ నాయకత్వ పగ్గాలను వదిలేసిన రాహుల్, తర్వాత పరోక్షంగా పార్టీపై పట్టు బిగించారు. పాతతరం నేతలకు పొగపెట్టారు. 23 మంది నేతలు జీ-23గా మారి సోనియా గాంధీకి లేఖ రాయడం వెనుక రాహుల్ దూకుడే కారణమన్న విషయం తెలిసిందే. తర్వాతి క్రమంలో కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు 4,080 కిలోమీటర్ల మేర భారత్ జోడో పేరుతో చేపట్టిన పాదయాత్ర పార్టీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపాయి. రాహుల్ గాంధీ రాజకీయాలను ఆటవిడుపుగా చూస్తారని, ఆయనకు పరిణితి లేదని ప్రత్యర్థులు చేసిన ప్రచారం, ముద్రను ఈ పాదయాత్ర ద్వారా కొంతవరకు చెరిపేసుకోగలిగారు. తొలుత ప్రధాని అభ్యర్థిగా సొంతపార్టీలోనే సీనియర్ నేతల విశ్వాసం పొందలేకపోయిన రాహుల్ గాంధీ ఇప్పుడు మిత్రపక్షాలతో కలిపి ఏర్పాటు చేసిన కూటమి నుంచి కూడా సానుకూలత పొందగల్గుతున్నారు.. ఇప్పటికే ప్రజాక్షేత్రంలో రాహుల్ గాంధీతో సమానంగా? ఇంకా చెప్పాలంటే కొన్ని అంశాల్లో కాస్త ఎక్కువగానే ప్రియాంక గాంధీకి ఆదరణ కనిపిస్తుంది. ప్రజలు ఆమెలో ఉక్కు మహిళగా పేరొందిన మాజీ ప్రధాని ఇందిరా గాంధీని చూస్తున్నారు. చూడ్డానికి మాత్రమే కాదు, వేషభాషలు, మాట్లాడే తీరు కూడా నానమ్మను తలపించేలా ఉంటాయి. ఈ మధ్యనే జరిగిన హిమాచల్, కర్నాటక రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ప్రియాంక ప్రచారం నిర్వహించిన విషయం తెలిసిందే. హిమాచల్ ప్రదేశ్‌లో ఎన్నికల ప్రచారానికి బాధ్యత వహించి, అక్కడ పార్టీకి విజయాన్ని అందించడంలో కీలకంగా వ్యవహరించారు. అలాగే కర్ణాటకలో రాహుల్ గాంధీ 21 సభలు, సమావేశాలు, రోడ్‌షోలు నిర్వహించగా? ప్రియాంక గాంధీ 25 సభలు, రోడ్‌షోలలో ప్రసంగించారు. ఈ ఏడాది చివర్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తెలంగాణా, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో పార్టీ ప్రచారంలో ప్రియాంక ముఖ్య పాత్ర పోషించబోతున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఆమె సహజసిద్ధమైన ఆకర్షణ, అయస్కాంత తేజస్సు, స్పష్టమైన వ్యక్తీకరణ వంటి ప్రతిభ, నైపుణ్యాలు సమాజంలోని విభిన్న వర్గాలను ఆకట్టుకునేలా చేస్తున్నాయని ప్రియాంక ఎదుగుదలను నిశితంగా గమనిస్తున్నవారు అంటున్నారు. ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ విజయం సాధించకపోయినప్పటికీ.. ఆమె నేతృత్వంలో పార్టీ బలోపేతం కావడం, గతం కంటే పుంజుకోవడాన్ని ఇందుకు ఉదాహరణలుగా చూపిస్తున్నారు. ఈ ప్రత్యేకతలు ఆమెను పార్టీలోనే కాదు, కుటుంబంలోనూ మరో పవర్ సెంటర్‌గా మార్చేందుకు దోహదపడతాయి. అదే జరిగితే.. రాహుల్ భవితవ్యం ప్రశ్నార్థకంలో పడుతుంది. పార్టీ లేదా కుటుంబం ప్రియాంక గాంధీకి ఏమాత్రం అవకాశం కల్పించినా.. పరోక్షంగా రాహుల్ గాంధీ విఫలం చెందినట్టు అంగీకరించాల్సి వస్తుంది. ఇవన్నీ ప్రస్తుతం ప్రియాంక రాక సందర్భంగా ఎదురవుతున్న సందేహాలు, సవాళ్లు, ప్రశ్నలు. అన్నాచెల్లెళ్లు రాహుల్ ? ప్రియాంక ఇద్దరూ ఎన్నికల బరిలో నిలిచి పార్టీ శ్రేణులను ఉత్తేజితం చేస్తే ఫలితాలు మరింత మెరుగ్గా ఉంటాయని అంచనా వేస్తున్నారు. ప్రియాంకను రాయ్‌బరేలి నుంచి, రాహుల్ గాంధీ వాయనాడ్ నుంచి పోటీ చేస్తే ఉత్తర, దక్షిణ భారతదేశాల్లో పార్టీకి ఊపొస్తుందని సలహాలు, సూచనలు కూడా వినిపిస్తున్నాయి. వీటన్నింటికీ మించి మహిళా శక్తి పార్టీకి అనుకూలంగా మారుతుందని, దేశ జనాభాలో సగం ఉన్న మహిళలను ఆకట్టుకోవడంలో ప్రియాంక కీలక పాత్ర పోషిస్తారని పార్టీ శ్రేణులు ఆకాంక్షిస్తున్నాయి. మరోవైపు కుటుంబ రాజకీయాలు, రాజకీయ వారసత్వాల గురించి పదే పదే విమర్శలు చేస్తున్న భారతీయ జనతా పార్టీ (బీజేపీ)ని దృష్టిలో పెట్టుకుని పార్టీ నాయకత్వం, గాంధీ కుటుంబం ప్రియాంక ఆరంగేట్రంపై ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

# లక్ష్మీ ప్రధమైన మాసం శ్రావణం



### (శ్రావణ మాస విశిష్టత)

స్థితికారుడు అయిన శ్రీమహావిష్ణువుకు దేవేరి అయిన శ్రీ మహాలక్ష్మికి శ్రావణమాసం అత్యంత ప్రీతికరమైనది. ఈ దివ్యమైన శ్రావణ మాసంలో అనేక పూజలు, వ్రతాలు, నోములు, ఆచరించడంతో విశేష ఫలితాలను, సకల సౌభాగ్యాలను ప్రసాదిస్తాయని భక్తుల విశ్వాసం. చాంద్రమానం ప్రకారం తెలుగు మాసాలలో శ్రావణమాసం ఐదవది. పౌర్ణిమి నాడు చంద్రుడు శ్రవణ నక్షత్రంలో ఉండుట వలన దీనికి శ్రావణ మాసం అనే పేరు వచ్చినట్లు మన పురాణాల వల్ల తెలుస్తుంది. శ్రీ మహావిష్ణువు జన్మ నక్షత్రం శ్రావణ నక్షత్రం కావడంతో ఈ మాసానికి శ్రావణ మాసం అని పేరు వచ్చింది. ఈ మాసంలో మహావిష్ణువుకు చేసే పూజలు అనంత పుణ్య ఫలాలను ఇస్తాయి. శ్రావణమాసం మహిళలకు ఏంతో పవిత్రమైన మాసం. మహిళలు పాటించే వ్రతాలన్ని అధికంగా ఈ మాసంలో ఉండడం వల్ల దీనిని వ్రతాల మాసమని, సౌభాగ్యాన్ని ప్రసాదించే మాసమని కూడా పిలుస్తారు.

### శ్రావణ మాసంలో విశేష పర్వదినములు..

1.మంగళగౌరీ వ్రతం 2. వరలక్ష్మీ వ్రతం 3.నాగచతుర్థి. 4. పుత్రదా ఏకాదశి. 5. రాఖీ పూర్ణిమ 6.హయగ్రీవ జయంతి. 7. రాఘవేంద్ర జయంతి. 8. శ్రీ కృష్ణాష్టమి. 9. కామిక ఏకాదశి. 10. పోలాల అమావాస్య

### మంగళగౌరీ వ్రతం..

శ్రావణమాసం మందు ఆచరించ వలసిన వ్రతములలో మొదటిది మంగళగౌరీ వ్రతం. ఈ నెలలో వచ్చే నాలుగు మంగళ వారాలు మంగళ గౌరీని పూజించాలి. పార్వతి దేవికి మరొక పేరు గౌరీ – మంగళ గౌరీ. సాధారణంగా కొత్తగా పెళ్ళయిన ముత్తైదువలు ఈ వ్రతాన్ని చేస్తారు. ఈ వ్రతాన్ని ఆచరించడం వల్ల మహిళలకు సౌభాగ్యకరమైన ఐదవతనం కలకాలం నిలుస్తుందని ప్రతీతి. ఈ వ్రత విశిష్టతను స్వయంగా శ్రీ కృష్ణుడు ద్రౌపదికి వివరించినట్లు పురాణాలలో పెర్కోన్నారు.

### వరలక్ష్మీ వ్రతం..

శ్రావణ మాసంలో మహిళలకు అతి ముఖ్యమైన ప్రధానమైనది శ్రీ వరలక్ష్మీ వ్రతం. దీనిని పూర్ణిమ ముందు వచ్చే శుక్రవారం ఆచరిస్తారు. ఈ రోజున వరలక్ష్మీ దేవతను పూజిస్తే అష్టలక్ష్మీ పూజలకు సమానం అనే నమ్మకంతో ప్రతి ఒక్కరు తమ కుటుంబాల సమేతంగా పాలు పంచుకుంటారు. భక్తి శ్రద్దలతో లక్ష్మీదేవిని పూజిస్తే అష్టైశ్వర్యాలు లభిస్తాయని ప్రగాఢ విశ్వాసం.

### శుక్లచవితి-నాగచతుర్థి..

మన రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో ఈ రోజును నాగులచవితి పండుగల జరుపుకొని రోజంతా ఉపవాసం ఉండి పుట్ట వద్దకు వెళ్ళి పాలు పోసి, నాగ దేవతను పూజిస్తారు. దుర్వాయుగ్మ వ్రతం చేయడానికి కుడా విశేషమైన రోజు ఈ శుక్ల చవితి.

### శుక్ల ఏకాదశి-పుత్రదా ఏకాదశి..

శ్రావణ శుద్ధ ఏకాదశిని పుత్రదా ఏకాదశి, లలిత ఏకాదశి అంటారు. ఈ రోజున గొడుగు దానమిస్తే విశేష ఫలితాన్ని పొందవచ్చు. పుత్ర సంతానాన్ని కోరుకొనేవారు ఈ రోజు ఏకాదశీ వ్రతాన్ని ఆచరించడంతో మంచి ఫలితాన్ని పోందవచ్చు.

### శ్రావణ పూర్ణిమ రాఖీపూర్ణిమ..

అన్న, తమ్ముని శ్రేయస్సుని కోరుతు అక్కా చెల్లెళ్ళు సోదరుని చేతికి రాఖీ కట్టే పండుగే ఈ రాఖీ పూర్ణిమ. సోదరునికి రాఖీ కట్టి, నుదుట బొట్టు పెట్టి అనంతరం మిఠాయిలను తినిపిస్తారు. సోదరుడు సోదరిని ఆశీర్వదించి కానుకలివ్వడం ఆనవాయితీ. ఈ రోజున విశ్వబ్రాహ్మణులు, బ్రాహ్మణ, క్షత్రియ , వైశ్యులు తమ పాత యజ్ఞోపవీతాన్ని విసర్జించి కొత్త దానిని ధరించడం ఆచారం. అందుచేత ఈ రోజుని జంధ్యాల పూర్ణిమ అని కూడా పిలుస్తుంటారు

### పూర్ణిమ హయగ్రీవ జయంతి..

ఈ రోజుననే శ్రీమహావిష్ణువు వేదాలను రక్షించేందుకు హయగ్రీవ రూపం ధరించినట్లు పురాణాలు చెబుతున్నాయి. హయగ్రీవుడు జన్మించిన ఈ రోజుని హయగ్రీవ జయంతిగా జరుపుకొని, హయగ్రీవుడిని పూజించి శనగలు, ఉలవలతో గుగ్గిళ్ళు చేసి నైవేద్యం సమర్పించడం సర్వ శ్రేష్టం.

### కృష్ణవిదియ- శ్రీ రాఘవేంద్రస్వామి జయంతి..

మంత్రాలయంలో శ్రీ గురు రాఘవేంద్రస్వామి జయంతిని పురస్కరించుకొని విశేష పూజలను చేస్తారు. అంతే కాక. క్రీ.శ.1671 వ సంవత్సరంలో విరోధికృత్ నామ సంవత్సర, శ్రావణ బహుళ విదియ నాడు శ్రీ రాఘవేంద్రస్వామి వారు సజీవంగా సమాధిలో ప్రవేశించారని ప్రాచీన గ్రంధాలలో పేర్కొన్నారు

### కృష్ణపక్ష అష్టమి శ్రీకృష్ణాష్టమి..

శ్రీమహావిష్ణువు యొక్క ఎనిమిదో అవతారమే శ్రీకృష్ణ అవతారం. శ్రీకృష్ణ పరమాత్మ జన్మించిన శుదినమే ఈ శ్రీకృష్ణాష్టమి. దీనినే జన్మాష్టమి అని కూడా పిలుస్తారు. ఈ రోజు ఉదయం ఉపవాసం ఉండి సాయంత్రం కృష్ణుడిని పూజించి నైవేద్యంగా పాలు, పెరుగు, వెన్నలను సమర్పించడం అనంతరం ఉట్టిని కొట్టే ఆచారంగా అనాధిగా వస్తోంది.

### కృష్ణపక్ష ఏకాదశి కామిక ఏకాదశి..

ఇక బహుళ పక్షంలో వచ్చే ఏకాదశినే కామిక ఏకాదశి. ఈ రోజున వెన్నను దానం చేయాలని పెద్దలు అంటారు. తద్వారా ఈతి బాధలు పోయి, కోరికలన్నీ నెరవేరుతాయని శాస్త్ర వచనం.

### కృష్ణపక్ష అమావాస్య పోలాల అమావాస్య..

పోలాల అమావాస్యను మహిళలు శ్రావణ మాసములో కృష్ణపక్ష అమావాస్య రోజున జరుపుకుంటారు. సంతానాన్ని కోరుకునే మహిళలు దీనిని భక్తి శ్రద్దలతో చేసుకోవాలని పెద్దలు చెబుతుంటారు. కాలక్రమేణా పోలాల అమావాస్య అన్న పేరు కాస్తా, పోలేరు అమావాస్య గా మారి, పోలేరమ్మ అనే గ్రామ దేవతలను ఆరాధించే పర్వధినంగా మార్పు చెందింది. దీనిని ఆచరించడం ద్వార పిల్లలకు అకాల మృత్యు భయం తొలగిపోతుంది అని మన శాస్త్రాలు తెలుపుచున్నాయి.



రవి కుమార్ సంతోజు
భడంగ్ పేట్

# యాదాద్రి క్షేత్రం..
# సొబగుల సోయగం



అద్భుత శిల్పకళా నైపుణ్యంతో యాదాద్రిలో పంచనారసింహ క్షేత్రం రూపుదిద్దుకుంటోంది. ఆధారశిల నుంచి రాజగోపురం వరకు నల్లరాతి కృష్ణ శిలలతో నిర్మాణం అవుతున్న ఏకైక ఆలయంగా చరిత్రలో నిలిచిపోనుంది. ఇప్పటికే ప్రధాన ఆలయ పనులన్నీ పూర్తి చేసుకున్న స్వయం భూక్షేత్రం.. త్వరలోనే భక్తులకు పునః దర్శనం కల్పించే దిశగా తుది మెరుగులు దిద్దుకుంటోంది. ఈ ఆలయం భక్తులకు పురాణ ప్రాశస్త్య శోభను కలిగించనుంది. కృష్ణశిలలతో ఇప్పటికే ఆలయాన్ని అంతా నిర్మించారు. ఆలయానికి నలు వైపులా భక్తులను ఆకర్షించే విధంగా రాతి విగ్రహాలను ఏర్పాటు చేశారు.

**నలు దిక్కులా రాతి విగ్రహాలు :** లక్ష్మీనరసింహస్వామి ఆలయ పునఃనిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి. ప్రధానాలయాన్ని పురాణ ప్రాశస్త్యమైన రాతి శిలా సౌరభాలను అద్దుతున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు అడుగడుగునా ఆధ్యాత్మిక చింతన కలిగే విధంగా తీర్చిదిద్దుతున్నారు. ఇందులో భాగంగానే ప్రధానాలయ మండపానికి నలుదిక్కులా విమానాలు, ప్రాకార మండపాలపై దేవదేవుడు నృసింహుడి ఇష్టవాహనమైన గరుత్మంతుడి విగ్రహాలను, ఆ విగ్రహాలకు ఇరువైపులా సింహం, శంకుచక్ర నామాలు ఏర్పాటు చేశారు. రెండున్నర అడుగుల ఎత్తుతో గరుత్మంతుడి విగ్రహాలు, ఒకటిన్నర అడుగు ఎత్తుతో సింహపు విగ్రహాలు, శంకు, చక్ర, తిరునామాలను అమర్చారు.

**లోపలి సాలహారాల్లో విగ్రహాల బిగింపు** ప్రధాన ఆలయ మొదటి ప్రాకారంలోని సాలహారాల్లో శ్రీత్రిదండి చినజీయర్ స్వామి సలహాలు, సూచనలతో దేవతా మూర్తుల విగ్రహాలను బిగించే ప్రక్రియను ఇటీవల పూర్తి చేశారు. ప్రధాన ఆలయం మొదటి ప్రాకారంలో సాలహారాల్లో 93 విగ్రహాలను బిగించారు. ఇందులో ప్రధానంగా దశవతారాలు, అష్టలక్ష్మి, నృసింహస్వామి, ఆళ్వారులు, నారాయణమూర్తి వంటి విగ్రహాలను అమర్చారు. ఈ అంతర్, బాహ్య ప్రాకార మండపాల పైభాగంలోని సాలహారాల్లో విగ్రహాలను బిగించాల్సి ఉంది. సుమారు 150 విగ్రహాలు ప్రస్తుతం ఆళ్లగడ్డలో తయారు అవుతున్నాయి. వీటిని ఆలయ ప్రారంభం వరకు బిగించనున్నారు.


**రాజగోపురాల ముందు..** ఆలయానికి నలు దిశలుగా పంచ, సప్త తల రాజగోపురాలను నిర్మించారు. ఈ రాజగోపురాలకు ముందు భాగంలో ప్రత్యేక ఆకర్షణీయంగా రాతి విగ్రహాలను ఏర్పాటు చేశారు. తూర్పు, పడమర రాజగోపురాల ముందు భారీ ఏనుగులు, ఉత్తర, దక్షిణ రాజగోపురాల ముందు భాగాల్లో రాతితో చెక్కిన భారీ సింహం విగ్రహాలను అమర్చారు. తూర్పు రాజగోపురం నుంచి భక్తులు ఆలయంలోకి ప్రవేశించి పడమటి రాజగోపురం నుంచి బయటికి వచ్చే సమయంలో ఈ భారీ ఎనుగు విగ్రహాలు కనువిందు చేయనున్నాయి.

ఇక ఆలయానికి దక్షిణ, ఉత్తర రాజగోపురాల దిక్కుల్లో పర్యటించే సమయంలో సింహం విగ్రహాలు భక్తులను ఆధ్యాత్మిక పారావశ్యంలోకి ముంచెత్తనున్నాయి. ఆలయ సన్నిధిలోని బ్రహ్మోత్సవ మండపం, వేంచేపు మండపం, పుష్కరిణి మండపాలపై ఇప్పటికే గరుత్మంతుడి విగ్రహాలను బిగించారు.

# రూ 14 వేల కోట్లు డ్వాక్రా రుణమాఫీ

# ఎగ్గొట్టిన నయవంచకుడు చంద్రబాబు

**- 90 లక్షల మంది మహిళలు ఉసురు ఊరికే పోదు - కాపు ద్వేషితో పవన్ దోస్తీ వైయస్సార్ సున్నా వడ్డీ భారీ బహిరంగ సభలో**
**- డిప్యూటీ సీఎం కొట్టుసత్యనారాయణ -12 వేల మందికి పైగా హాజరైన లబ్ధిదారులు**




**తాడేపల్లిగూడెం** డ్వాక్రా రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి 14000 కోట్ల రూపాయలు ఎగ్గొట్టిన నయ వంచకుడు చంద్రబాబు అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవాదాయ ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ విమర్శించారు. 90 లక్షల మంది మహిళల ఉసురు ఊరికే పోదని పేర్కొన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో గురువారం నియోజకవర్గస్థాయి వైయస్సార్ సున్నా వడ్డీ లబ్ధిదారులతో భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభకు సుమారు 12 వేల మందికి పైగా లబ్ధిదారులైన మహిళలు హాజరయ్యారు. ఈ సభలో వేలాది మంది మహిళలను ఉద్దేశించి డిప్యూటీ సీఎం కొట్టు ప్రసంగించారు. 2014లో డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తానని మహిళలను నమ్మించి చంద్రబాబు అధికారంలోకి వచ్చాడని విమర్శించారు. అప్పటికి 90 లక్షల మంది మహిళలకు 14 వేల కోట్ల రూపాయల మేర డ్వాక్రా రుణాలు ఉన్నాయని మంత్రి కొట్టు తెలియజేశారు. మహిళల ఓట్లు కొల్లగొట్టి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఆ తర్వాత డ్వాక్రా రుణమాఫీ చేయకుండా మహిళలను నమ్మించి దారుణంగా వంచించిన నయవంచకుడని మంత్రి కొట్టు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రుణమాఫీ చేయకపోగా అసలు కు వడ్డీకి అపరాధ వడ్డీ కలిపి డ్వాక్రా మహిళలను చంద్రబాబు నిలువునా ముంచాడని విరుచుకుపడ్డారు. అపరాధ వడ్డీతో అప్పటికి ఉన్న రుణభారం పెరిగిపోవడంతో కొత్త రుణాలు ఇప్పించి దాని నుంచి పాత రుణం మినహాయించి డ్వాక్రా మహిళలను మరింత అప్పుల పాలు చేశాడని అన్నారు. డ్వాక్రా రుణమాఫీ చేస్తానని మాట ఇచ్చి తప్పిన చంద్రబాబుకు 90 లక్షల మంది మహిళల ఉసురు తగిలిందన్నారు. మహిళల ఉసురు పోసుకున్న తెలుగుదేశం పార్టీ చంద్రబాబు జీవితంలో తిరిగి అధికారంలోకి రాలేరని మంత్రి కొట్టు తెలియజేశారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేశారని, హామీ ఇవ్వకపోయినా సున్నా వడ్డీ కూడా అమలు చేస్తున్నారని తెలియజేశారు. 2019 ఏప్రిల్ 11 నాటికి ఉన్న డ్వాక్రా రుణాలను మాఫీ చేసి నాలుగు విడతల్లో డ్వాక్రా మహిళల ఖాతాల్లో నేరుగా జమ చేస్తానని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే మూడు విడతలు దిగ్విజయంగా అమలు చేశారన్నారు. 25వేల కోట్ల రుణమాఫీ నాలుగు విడతల్లో జమ చేయడంతో పాటు మరో 7 వేల కోట్లు సున్నా వడ్డీ ఇచ్చి మొత్తం 32 వేల కోట్ల రూపాయలు ఆర్థిక లబ్ధిని డ్వాక్రా మహిళలకు చేకూర్చిన ఘనత ముఖ్యమంత్రి జగనన్నకే దక్కుతుందన్నారు. రుణమాఫీ చేస్తానని డ్వాక్రా మహిళలకు 14 వేల కోట్లు ఎగ్గొట్టిన చంద్రబాబు ఎక్కడ, ఇచ్చిన మాటకు కట్టుబడి రుణమాఫీ, 0 వడ్డీ రూపంలో డ్వాక్రా మహిళలకు 32 వేల కోట్ల రూపాయలు ఇస్తున్న వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎక్కడ అని మహిళలు ఆలోచించాలని మంత్రి కొట్టు కోరారు. ఈ విషయంలో చంద్రబాబుకు జగన్ కు నక్కకు నాగ లోకానికి ఉన్నంత తేడా ఉంది అన్నారు. ఇంతే కాకుండా 32 లక్షల మందికి జగనన్న ఇంటి స్థలాలు ఇచ్చి సొంత ఇంటి కల నెరవేరుస్తున్నారు. దీనికోసం 72 వేల ఎకరాలు భూమి కొనుగోలు చేసి లేఅవుట్లు వేసి అన్ని మౌలిక సదుపాయాలతో జగనన్న కాలనీలను తీర్చిదిద్దుతున్నారన్నారు. తాడేపల్లిగూడెంలో 5376 టిడ్కో గృహాలను ఇస్తున్నామన్నారు. మిగిలిన పనులు పూర్తి చేయడానికి 42 కోట్లు మంజూరయ్యాయని, అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతి నాటికి లబ్ధిదారులకు టిడ్కో గృహాలను అందజేయనున్నట్లు మంత్రి కొట్టు సత్యనారాయణ ప్రకటించారు. రాష్ట్రంలో ఎంత పెద్ద ఎత్తున సంక్షేమం జరుగుతుంటే ప్రతిపక్ష తెలుగుదేశం చంద్రబాబు దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్ చూసి ఓర్వలేకపోతున్నారన్నారు. ఎలాగైనా ఈ సంక్షేమ ప్రభుత్వాన్ని దింపేయాలని ప్రజలకు మేలు జరగకూడదని రకరకాల కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. దుష్టశక్తులన్నీ ఏకమై సంక్షేమ ప్రభుత్వాన్ని పడగొట్టాలని చూస్తున్నాయన్నారు. మన రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమ పాలనను చూసి దేశం మొత్తం గర్వపడుతుందన్నారు. అన్ని రాష్ట్రాలు మన వైపే చూస్తున్నాయన్నారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి తమ రాష్ట్రంలో కూడా ఈ పథకాలు అమలు చేయడానికి అధ్యయనం కోసం ఉన్నతాధికారుల బృందాలను పంపిస్తున్నారు అంటే మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదర్శ పాలనకు నిదర్శనం అన్నారు. 2014 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి కౌంటర్ గ్యారెంటీ ఇచ్చిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆ తర్వాత ఆ ప్రభుత్వాన్ని గాని చంద్రబాబును గాని ఎందుకు నిలదీయలేదని మంత్రి కొట్టు ప్రశ్నించారు.× డ్వాక్రా మహిళలకు రుణమాఫీ ఎందుకు చేయలేదని ఏనాడైనా చంద్రబాబును పవన్ కళ్యాణ్ ప్రశ్నించాడా అని నిలదీశారు. కాపు ద్వేషి అయిన చంద్రబాబుతో జతకట్టి పవన్ కళ్యాణ్ కాపు జాతి పౌరుషాన్ని మంట కలిపాడని విమర్శించారు. మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కాపు జాతికి సముచిత గౌరవాన్ని ఇస్తూ ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చారన్నారు. ఈ సంక్షేమ ప్రభుత్వం ఇలాగే కొనసాగితే తమకు మనుగడ ఉండదని తెలుగుదేశం చంద్రబాబు లోకేష్ పవన్ కళ్యాణ్ బెంబేలెత్తిపోతున్నారు అన్నారు. సంక్షేమ పథకాలను రద్దుచేసి పేద ప్రజల నోట్లో మట్టి కొట్టాలని వారి ప్రయత్నం అని ఆరోపించారు. దుర్మార్గుల దుష్ట పన్నాగాలను అర్థం చేసుకుని అలాంటి వారికి 2024 ఎన్నికల్లో మరోసారి గుణపాఠం చెప్పాలని మంత్రి కొట్టు సత్యనారాయణ పిలుపునిచ్చారు. సంక్షేమ ప్రభుత్వాన్ని కొనసాగించుకోవడానికి పేద ప్రజలకు మేలు జరగడానికి వైకాపాకు అండగా ఉండాలని ఆయన కోరారు. వచ్చే ఎన్నికల్లో వైకాపాను గెలిపించి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఏడు కోట్ల 34 లక్షల రూపాయల వైయస్సార్ సున్నా వడ్డీ నమూనా చెక్కును లబ్ధిదారులకు అందజేశారు.

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ల చిత్రపటాలకు మహిళలు పాలాభిషేకం చేశారు. ఇంకా ఈ సభలో వైకాపా జిల్లా అధికార ప్రతినిధి కొలుకులూరి ధర్మరాజు, వైకాపా పట్టణ అధ్యక్షులు గుండుబోగుల నాగు, పెంటపాడు ఎంపీపీ దాసరి హైమావతి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కైగాల శ్రీనివాసరావు, తాడేపల్లిగూడెం జడ్పిటిసి ముత్యాల ఆంజనేయులు, టిఎల్ఎఫ్ ప్రెసిడెంట్ బి.రామలక్ష్మి తదితరులు ప్రసంగించారు.

మున్సిపల్ కమిషనర్ డాక్టర్ అనపర్తి శామ్యూల్ సభ నిర్వహకులుగా వ్యవహరించారు. నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ అడపా దుర్గేష్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, సిజిఎఫ్ కమిటీ మెంబర్ కర్రి భాస్కరరావు, మాజీ జెడ్పిటిసి ముప్పిడి సంపత్ కుమార్, దృశ్య కళల కార్పొరేషన్ డైరెక్టర్ మానికొండ వెంకటేశ్వరరావు, తాడేపల్లిగూడెం మండలం మహిళా ప్రెసిడెంట్ నూనె రాధ, పెంటపాడు మండలం వైకాపా గౌరవ అధ్యక్షులు గుండుమోగుల సాంబయ్య, తాడేపల్లిగూడెం వైస్ ఎంపీపీలు సూర్పని రామకృష్ణ కట్టా రంగబాబు, వైకాపా యువ నాయకులు కొట్టు విశాల్, పసల చంటి, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సంపత్ రావు లక్ష్మణరావు, పెంటపాడు మండలం వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కట్టు బోయిన కృష్ణ ప్రసాద్, తాడేపల్లిగూడెం తహసిల్దార్ ఎడ్ల దుర్గా కిషోర్, ఎంపీడీవో విశ్వనాథం, తాడేపల్లిగూడెం డిఎస్పి, ఇంకా పలువురు సొసైటీ చైర్మన్ లు, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డ్ ఇన్చార్జిలు తదితరులు వేదిక అలంకరించారు. తాడేపల్లిగూడెం పట్టణం, రూరల్ పెంటపాడు మండలాల నుంచి సుమారు 12 వేల మందికి పైగా డ్వాక్రా మహిళలు ఈ సభకు హాజరయ్యారు

## రేషన్ డీలర్ల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

**- ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు**



**కోరుట్ల** రేషన్ డీలర్ల సంక్షేమమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. గురువారం ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మెట్పల్లి పట్టణంలోని ఆయన నివాసంలో కోరుట్ల పట్టణం, మండల రేషన్ డీలర్లు తమకు రూ 70 నుండి రూ 140 కమిషన్ పెంచి ఇతర పలు సమస్యలను పరిష్కరించిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమాన్ని కోసం కృషి చేస్తున్నారన్నారు. రేషన్ డీలర్ల సమస్యలు ముఖ్యమంత్రి కేసీఆర్ కు తెలుసని అందుకే వారికి కమిషన్ పెంచారని తెలిపారు. రాబోయే రోజుల్లో రేషన్ డీలర్లు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ చర్యలు తీసుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ మండల రేషన్ డీలర్ల అధ్యక్షులు జేరుపోతుల శంకర్, బండ్ల సరోజన ,రేషన్ డీలర్లు బలిజ రాజారెడ్డి, మగ్గిడి వెంకటి, నూనె నవీన్, ఎండి ఆరిఫ్, శ్రీమన్నారాయణ, ఎల్లంకి రమేష్, పసుల గంగా నరసయ్య ,శ్రీనివాస్, అంజయ్య, వెంకటేష్, చిన్నయ్య, లక్ష్మీనారాయణ, బలిజ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణమాసం వేళ శ్రీవారికి ప్రత్యేక పూజలు...

**మద్దికేర** మద్దికేర మండల పరిధిలోని పెరవలి గ్రామంలో వెలసిన శ్రీభూదేవి రాజ్యలక్ష్మి సమేత శ్రీరంగనాథస్వామి వారికి వారం వారం ప్రేత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహనాధికారి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. పాలకమండలి చైర్మన్ దస్తగిరి గౌడ్, పాలకమండలి సభ్యుల అధ్యక్షతన శ్రావణమాసం సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు కోమండూరి రంగనాథాచార్యులు బృందం ఆధ్వర్యంలో ప్రతిరోజూ శ్రీవారికి అభిషేకం,అర్చనలు,ప్రత్యేక అలంకరణ, ఆకుపూజలు చేస్తారని తెలిపారు. మాసంలో వచ్చే శనివారాలలో దర్శనం కోసం విచ్చేసిన భక్తులకోసం మధ్యాహ్నం,రాత్రి వేళలో అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేసామన్నారు

.రెండవ శనివారం మాజీ జడ్పీటిసి సభ్యులు పోతుల పురుషోత్తం చౌదరి అన్నదానం కార్యక్రమం చేస్తారని,మూడవ శనివారం పారిశ్రామిక వేత్త మరియు విరాళాల దాత కీశే పారా రామన్న కుమారులు పారా రామచంద్ర ప్రసాద్,పారా విశ్వనాథ్ చౌదరి లు అన్నదానం చేస్తారని తెలిపారు. మొదటి,నాల్గవ శనివారాలలో దాతలు సహకారంతో అన్నదానం చేస్తామని తెలిపారు. మూడవ శనివారం ఆలయానికి ఐదు కిలోమీటర్ల దూరంలో వెలసిన శ్రీవారి పాదాలకు ప్రత్యేక అభిషేకాదులు, పూజలు చేస్తారన్నారు. శ్రావణ పౌర్ణమి సందర్భంగా స్వామివారు గరుడవాహనం పై ఆలయ మాడ వీధులలో వెంచేస్తారని, గోకులాష్టమి సందర్భంగా ఉట్లోత్సవం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. భక్తులుఆయా కార్యక్రమాలలో పాల్గొని,స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించి,స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఈవో చంద్రశేఖర్ రెడ్డి తెలియజేశారు.

## నెల్లూరు నగరంలో ఘనంగా హాసిని నాయక్ జన్మదిన వేడుకలు



**నెల్లూరు** నెల్లూరు నగరంలోని ఆత్మకూరు బస్టాండ్ వద్ద కావ్య నాయక్, వైష్ణవి నాయక్, సమీరా నాయక్, రవితేజ నాయక్ , పూజానాయక్ ఆధ్వర్యంలో ట్రాన్స్ జెండర్స్ రాష్ట్ర అధ్యక్షురాలు హాసిని నాయక్ జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు హాసిని నాయక్ జన్మదిన సందర్భంగా నెల్లూరు నగరంలోని ఆత్మకూరు బస్టాండ్ వద్ద నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. నెల్లూరు నందు ట్రాన్స్ జెండర్లలో సుమారు 12 మంది పెద్దలు ఉన్నారని తెలిపారు. వాళ్లందరూ కలిసి హాసిని నాయక్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగిందన్నారు. అదే విధంగా పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు, వస్త్ర దానం, దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. హాసిని నాయక్ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు జీవించి, మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని భగవంతున్ని ప్రార్థించారు. రాయలసీమ ట్రాన్స్ జెండర్స్ కి ముందు నిలబడి, వారందరికీ అండగా ఉండాలని కోరారు. పై కార్యక్రమంలో కావ్య నాయక్, వైష్ణవి నాయక్, సమీరా నాయక్, రవితేజ నాయక్, పూజా నాయక్ మరియు అధిక సంఖ్యలో ట్రాన్స్ జెండర్స్ పాల్గొన్నారు.

## క్లౌడ్‌బస్ట్ వల్ల భారీ వరదల వల్ల వేలాడుతోన్న రైల్వే ట్రాక్



**షిమ్లా :** హిమాచల్ ప్రదేశ్‌లో ఆకస్మిక వర్షాలు, వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. షిమ్లాతో పాటు అనేక ప్రాంతాల్లో భీకర స్థాయిలో నష్టం వాటిల్లింది. నాలుగు రోజులుగా కురుస్తున్న వానల వల్ల రోడ్లు, ఇండ్లు కొట్టుకుపోతున్నాయి. సమ్మర్ హిల్ వద్ద ఉన్న షిమ్లా-కల్కా రైల్వే లైన్ డ్యామేజ్ అయ్యింది. క్లౌడ్‌బస్ట్ వల్ల భారీ వరద రావడంతో.. రైల్వే ట్రాక్ కింద ఉన్న మట్టి ఊడ్చుకుపోయింది. దీంతో ఆ రైల్వే ట్రాక్ వేలాడుతోంది దీనికి సంబంధించిన వీడియో ఒకటి వైరల్ అవుతోంది. ఇతర ప్రదేశాల్లోనూ రైల్వే ట్రాక్ అక్కడక్కడ ధ్వంసమైంది.

## భక్తుల భద్రత కోసం ఆపరేషన్ చిరుత కొనసాగిస్తాం

**- భక్తుల చేతికి కర్ర ఇచ్చి బాధ్యత నుండి తప్పించుకోము**
**- టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి**



**తిరుమల** తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల భద్రత దృష్ట్యా ఆపరేషన్ చిరుతను కొనసాగిస్తామని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి తెలిపారు . తిరుమల నడకదారిలో గురువారం తెల్లవారు జామున చిరుత బోనులో చిక్కిన విషయం తెలిసిందే . టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి తో కలసి కరుణాకర రెడ్డి గురువారం ఉదయం ఆ ప్రాంతాన్ని పరిశీలించారు . అటవీ శాఖ అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం చైర్మన్ మీడియాతో మాట్లాడారు. తిరుమల అటవీ ప్రాంతంలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కార్యచరణ రూపొందించి, అమలు చేస్తామన్నారు. వేకువజామున 1:30 గంటల ప్రాంతంలో చిరుత బోనులో చిక్కిందని చెప్పారు. బోనులో చిక్కిన చిరుత మగ చిరుతగా అధికార్లు నిర్ధారించారని ఆయన చెప్పారు. భక్తులకు భద్రత కల్పిస్తూనే, నడక మార్గం లోకి వచ్చే చిరుతలను బంధించే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చైర్మన్ చెప్పారు. అటవీ శాఖ అధికారుల ప్రతిపాదన మేరకే నడచి వచ్చే భక్తులకు చేతి కర్రలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆయన చెప్పారు. భక్తుల భద్రత లో భాగంగా అటవీ శాఖ సూచనల మేరకు అడవి లో 300 సిసి కెమెరాలు ఏర్పాటు చేశామని, మరో 200 కెమెరాలు ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు. భక్తులకు కర్రలు ఇచ్చి టీటీడీ తన బాధ్యత నుంచి తప్పించుకుంటోందని సోషియల్ మీడియాలో విమర్శలు చేయడం సమంజసం కాదన్నారు.

## విశాఖపట్నం - సికింద్రాబాద్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ సాంకేతిక కారణాలతో రద్దు

**- రైల్వే ప్రయాణికులకు అలర్ట్..**

విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ రావాల్సిన వందేభారత్ ఎక్స్‌ప్రెస్ అనివార్య కారణాల వల్ల రద్దయింది. సాంకేతిక కారణాలతో వందే భారత్ రైలును రద్దు చేసినట్లు రైల్వే అధికారులు తెలిపారు. గురువారం ఉదయం 5.45కి వందేభారత్ ట్రైన్ విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ బయలుదేరాల్సి ఉంది. అయితే, రైలును రద్దుచేయడంతో ప్రత్యామ్నాయంగా మరో రైలును ఏర్పాటు చేశామని రైల్వే అధికారులు తెలిపారు. ఈ ట్రైన్ వందేభారత్ ఆగే స్టాపుల్లోనే ఆగుతుందని వెల్లడించారు. కాగా.. ఈ ట్రైన్ విశాఖపట్నం నుంచి గురువారం ఉదయం 7 గంటలకు సికింద్రాబాద్‌కు బయలుదేరింది. ప్రయాణికులు ఈ మార్పును గమనించాలని అధికారులు కోరారు.

## టీఆర్ఎస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలి

**- తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా, వినతి పత్రం**



**కోరుట్ల** బీఆర్ఎస్ పార్టీఎన్నికల్లో ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు..గురువారం బీజేపీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణాధ్యక్షుడు దాసరి రాజశేఖర్ (టివి) ఆధ్వర్యంలో టిఆర్ఎస్ ప్రస్తుత బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరుతూ బీజేపీ నేతలుస్థానిక తాహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.. ఈ సందర్భంగా పలువురు బీజేపీ నేతలు మాట్లాడుతూ బూటకపు హామీలతో గద్దెనెక్కిన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని డిమాండ్ చేశారు.. అర్హులైన ఇండ్లు లేని నిరుపేదలకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలన్నారు. అలాగే నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి తో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలన్నారు.. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, మహిళలకు పావులా వడ్డీ రుణాలు వెంటనే ఇవ్వాలన్నారు.. భూమిలేని దళితులకు మూడెకరాల భూమిని ఇవ్వాలని, రైతు రుణమాఫీ ఏకకాలంలో చేస్తూ వారికి పనిముట్లు యంత్రాలను సబ్సిడీపై పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.. అనంతరం తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు.. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సుదవేణి మహేష్,పట్టణ ప్రధాన కార్యదర్శిలు పోతుగంటి శ్రీనివాస్, మోలుమూరి రాజమౌళి, కౌన్సిలర్ మాడవేణి నరేష్,నాయకులు యాదగిరి బాబు, పంచర్ విజయ్, ఆకుల రంజిత్, ఇందూరి తిరుమల వాసు, పీసరి నర్సయ్య ,మాసం ప్రసాద్, పిసరి అనిల్ ,బింగి వెంకటేష్ ,నల్ల రాజు ,ఎల్లాల నారాయణరెడ్డి ,రాజేందర్, శరత్ ,తోట రాజేష్, గిన్నెల అశోక్ ,దామ రాజేష్ ,అక్మల్‌బీజేవైఎం పట్టణ అధ్యక్షులు కలాల సాయిచంద్,నాయకులు చెట్లపల్లి సాగర్, గోనెల రాజశేఖర్, గుండేటి సాయికుమార్, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాద నివారణకు ప్రత్యేక చర్యలు

**- చాగలమర్రి ఎస్సై రమణయ్య**



**చాగలమర్రి** నంద్యాల జిల్లా చాగలమర్రి గ్రామంలో రోడ్డు ప్రమాద నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్సై రమణయ్య తెలిపారు. వాహనదారులు తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడిపేలా ప్రజలకు అవగాహన కలిపిస్తున్నట్లు ఆయన తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠీన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ముఖ్యంగా తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు ఇవ్వరాదని ఎస్సై రమణయ్య సూచించారు.

# కాంగ్రెస్‌తో వెళ్లడం అంటే కుక్కను పట్టుకొని గోదారిని ఈదడం లాంటిదే

**- కాంగ్రెస్‌తో వెళ్లడం అంటే కుక్కను పట్టుకొని**

**- గోదారిని ఈదడం లాంటిదే**

ఖమ్మం (ప్రశ్న న్యూస్) తెలంగాణ భవన్ లో ఖమ్మం జిల్లా నుంచి చేరికల సమావేశంలో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీని పట్టుకొని వెళ్లడం అంటే కుక్కను పట్టుకొని గోదారిని ఈదడం లాంటిదనే విషయం వెంకట్రావుకి నెల రోజుల్లోనే అర్థమైందని, తిరిగి పార్టీలో చేరుతున్నందుకు తారక రామారావు అభినందనలు తెలిపారు. ఆయన ద్వారా చేరిన పార్టీ నాయకుల రాజకీయ భవిష్యత్తును పార్టీ చూసుకుంటుందని, ఒకప్పుడు కొమురం భీం కోరుకున్న జల్, జంగల్, జమీన్ నినాదం స్ఫూర్తిని తెలంగాణ ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందన్నారు మంత్రి కేటీఆర్.

### కోటి ఎకరాల మాగానంగా తెలంగాణ

ఒక్క వర్షాకాలంలోనే కోటి ఎకరాల జమీన్ లో పంటను తెలంగాణ ఈరోజు సాగు చేస్తుందని, తెలంగాణ మొత్తంగా భూమాత పచ్చ చీర కట్టుకున్నదా అన్న తీరుగా తెలంగాణ రైతాంగం పంటలు పండిస్తున్నదని కేటీఆర్ తెలిపారు. ఒకప్పుడు అనుకునే తెలంగాణ కోటి రతనాల వీణ ఈరోజు కోటి ఎకరాల మాగానంగా మారిందని, ఇది సీఎం చంద్రశేఖర్ రావు వల్లనే సాధ్యమైందన్నారు కేటీఆర్. ఒకప్పుడు మంచం పట్టిన మన్యం అనే వార్తలు వస్తుండేవని, కానీ ఇప్పుడు అలాంటి పరిస్థితి ఉందా అని ప్రశ్నించారు.

### దేశానికే మిషన్ భగీరథను ఆదర్శం

ఇంటింటికి నీరు ఇవ్వాలన్న లక్ష్యాన్ని సాధించిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు అని, మన ముఖ్యమంత్రి జాతిని మేల్కొల్పిన తర్వాత మిషన్ భగీరథను ఆదర్శంగా తీసుకొని జల్జీవన్ మిషన్ కార్యక్రమాన్ని కేంద్రం చేపట్టిందని, కాంగ్రెస్ పాలిత చతిస్గడ్ రాష్ట్రంలో గోదావరి అవతల ఉన్న ప్రాంతాల్లో పోడు భూములకు పట్టాలను కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందా అని, మరి తెలంగాణలో నాలుగు లక్షల 50 వేలు ఎకరాల పోడుభూమి పట్టాలు ఇచ్చినట్లు ఛత్తీస్గఢ్ల ఇచ్చారా అని కేటీఆర్ ప్రశ్నించారు.

### కాంగ్రెస్ ను నమ్మకండి

కాంగ్రెస్ పార్టీ పాలిస్తున్న చత్తీస్గడ్ లో రైతుబంధు రైతు బీమా ఉందా అని, 24 గంటల ఉచిత విద్యుత్తు వ్యవసాయ రంగానికి అక్కడ ఉన్నదా అని, పండించిన పంట మొత్తాన్ని తెలంగాణ ప్రభుత్వం కొంటె మరి కాంగ్రెస్ చత్తీస్గడ్ లో కొంటున్నదా అని, కాంగ్రెస్ పాలిత చత్తీస్గడ్ రాష్ట్రం నుంచి రైతులు తెలంగాణకు వచ్చి తమ పంటను అమ్ముకుంటున్నారని, మరి రైతులకు సహాయం చేయని కాంగ్రెస్ కు ఎందుకు ఓటు వేయాలని మంత్రి కేటీఆర్ నిలదీసారు. కమ్యూనిస్టులు, నక్సలైట్లు ఒకప్పుడు చెప్పిన సమమాజ స్థాపన ఇప్పుడు జరుగుతున్నదన్నారు మంత్రి కేటీఆర్.

### గులాబీ గెలుపులో ఖమ్మం జిల్లా కీలకం

తెలంగాణ ఉద్యమంలో, తెలంగాణ తర్వాత ప్రభుత్వ ఏర్పాటులో జరిగిన ఎన్నికల్లో పెద్ద ఎత్తున విజయం సాధించిన తర్వాత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు రూపొందించారని, మూడోసారి గెలిచి ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు సీఎంగా హ్యాట్రిక్ సాధించబోతున్నారన్నారు మంత్రి కేటీఆర్. ఖమ్మం జిల్లాలో ఎవరికి టికెట్ ఇచ్చిన పార్టీ సైనికులుగా పనిచేసి గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉందని, రానున్న మూడు నెలల్లో ప్రతి ఇంటి గడపకు వెళ్లి, అన్ని నియోజకవర్గాల్లో పార్టీ జెండా ఎగరవేయాల్సిన అవసరం ఉందన్నారు మంత్రి కేటీఆర్.

# తీర్పుల్లో మహిళలపై ఈ పదాలు వాడొద్దు

పరిరక్షించే దిశగా సుప్రీంకోర్టు కీలక అడుగు వేసింది. లింగపరంగా మూస పద్ధతులతో నిండిన పదాలు, పదబంధాలను త్యజించేలా ఓ హ్యాండ్‌బుక్‌ను సుప్రీంకోర్టు విడుదల చేసింది. వాటిని కోర్టు ఆదేశాలలో ఉపయోగించకుండా న్యాయమూర్తులను హెచ్చరించింది. హ్యాండ్‌బుక్ ఆన్ కంబాటింగ్ జెండర్ స్టీరియోటైప్స్' పేరుతో విడుదల చేసిన ఈ హ్యాండ్ బుక్ ఆవిష్కరణ సందర్భంగా భారత ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ గత కోర్టు తీర్పులలో మహిళలకు ఉపయోగించిన అనేక అభ్యంతరకరమైన పదాలను ఉదహరించారు. ఈ పదాల వాడకం సరికాదని, కోర్టు తీర్పులలో మహిళలపై వీటిని వాడినట్లు సీజేఐ తెలిపారు. ఈ హ్యాండ్‌బుక్ యొక్క ఉద్దేశ్యం ఆ తీర్పులను విమర్శించడం లేదా వాటిని అనుమానించడం కాదని, ఇది లింగ పరమైన మూస పద్ధతులు అనుకోకుండా ఎలా కొనసాగుతున్నాయో తెలియజెప్పడమే అన్నారు. ఈ మూస పద్ధతులను నిర్వచించి వారిలో అవగాహన కల్పించడమే హ్యాండ్‌బుక్ లక్ష్యం అని జస్టిస్ చంద్రచూడ్ తెలిపారు. ఈ హ్యాండ్‌బుక్‌ను సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తామన్నారు. స్త్రీ ఇతరులతో సంబంధంలో ఉన్నప్పుడు ఆమెను 'ఉంపుడుగత్తె'గా సూచించే తీర్పుల్ని తాను చూసినట్లు సీజే చంద్రచూడ్ తెలిపారు. గృహ హింస చట్టం, ఎఫ్ఐఆర్‌లను రద్దు చేయడానికి దరఖాస్తులు ఉన్న తీర్పులలో స్త్రీలను 'కీప్‌లు' అని పిలుస్తున్నారని ఆక్షేపించారు. మరోవైపు సుప్రీం ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ హయాంలో లింగ మూస పద్ధతులను నిర్మూలించే హ్యాండ్‌బుక్ తీసుకురావడం సుప్రీంకోర్టు తీసుకున్న మరో కీలక నిర్ణయం. ఇప్పటికే సుప్రీంకోర్టు తీర్పులు ప్రాంతీయ భాషల్లో అనువదించే నిర్ణయం తీసుకున్నారు. దీన్ని స్వాతంత్ర వేడుకల్లో ప్రధాని కూడా ప్రశంసించారు.

# ఏపీ ఉన్నత విద్యలో గేమ్ ఛేంజర్

సంయుక్తంగా ఎడెక్స్‌ను రూపొందించాయి. ఉన్నత విద్య అభ్యసించే విద్యార్థులకు ప్రపంచస్థాయి పరిజ్ఞానం అందుబాటులోకి తెచ్చేందుకు వీలుగా ఎడెక్స్ ఆన్ లైన్ లో కోర్సులు అందిస్తోంది. ఈ ఒప్పందంపై ఎడెక్స్ వ్యవస్థాపకుడు, సీఈఓ, పద్మశ్రీ అవార్డు గ్రహీత అనంత్ అగర్వాల్, ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జె శ్యామలరావు సంతకాలు చేశారు. నిరుపేద విద్యార్థులకు ఈ ఒప్పందంతో మరింత మేలు జరుగుతుందని సీఎం వైఎస్ జగన్ తెలిపారు. ఉన్నత విద్య అభ్యసిస్తున్న విద్యార్థికి ప్రపంచప్రఖ్యాత యూనివర్శిటీల కోర్సులను నేర్చుకునే అవకాశం ఉంటుందన్నారు. కోర్సులు చేసిన విద్యార్థులకు హార్వర్డ్, ఎంఐటీ, క్రేంబ్రిడ్జి, ఆక్స్‌ఫర్డ్ లాంటి యూనివర్శిటీలతో ఎడెక్స్ సంయుక్త సర్టిఫికేషన్ విద్యార్థులకు లభిస్తుందన్నారు. వారికి ఉచితంగా ఈ కోర్సులు అందుబాటులోకి వస్తాయన్నారు. ఉపాధి, ఉద్యోగ అవకాశాలను ఈ సర్టిఫికెట్లు మరింతగా మెరుగుపరుస్తాయన్నారు.

విదేశాలకు వెళ్లి చదువుకోవడం అన్నది చాలామంది విద్యార్థులకు గగనమైన విషయమని, అలాంటిది ఆయా యూనివర్శిటీల కోర్సులను, అందులోనూ ప్రపంచ ప్రసిద్ధిచెందిన యూనివర్శిటీలు రూపొందించిన కోర్సులను సులభంగా నేర్చుకునే అవకాశం ఈ ఒప్పందంతో లభిస్తుందని సీఎం తెలిపారు. ప్రపంచంలో అనూహ్యంగా వస్తున్న శాస్త్ర, సాంకేతిక, సామాజిక , సాంఘిక శాస్త్రాలకు సంబంధించిన మార్పులపై ఉన్న వివిధ రకాల సబ్జెక్టులు, ఈ ఒప్పందం ద్వారా రాష్ట్రంలో ఉన్నత విద్య అభ్యసించే విద్యార్థులకు అందుబాటులోకి వస్తాయన్నారు. మన దేశంలో లభ్యంకాని ఎన్నోకోర్సులను కూడా నేర్చుకునే అవకాశం వస్తుందన్నారు.

అలాగే వివిధ కోర్సులకు అందుబాటులోలేని బోధనా సిబ్బంది కొరతను కూడా దీనిద్వారా అధిగమించినట్టు అవుతుందన్నారు. ఇంజినీరింగ్, మెడిసిన్ లాంటి కోర్సులే కాదు, ఆర్ట్స్, కామర్స్‌లో పలురకాల సబ్జెక్టులకు చెందిన కోర్సులు ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులకు అందుబాటులోకి వస్తాయన్నారు. దీంతోపాటు ఉన్నత విద్యలో సిలబస్‌ను పూర్తిస్థాయిలో పునఃపరిశీలన చేయాల్సి ఉందన్నారు.

ఇంజినీరింగ్, మెడిసిన్ సహా ఆర్ట్స్, కామర్స్ తదితర కోర్సులన్నింటినీ కూడా రీ డిజైన్ చేయాలన్నారు. ఆధునికతను అందిపుచ్చుకోవడం, నాణ్యమైన విద్యను అందచేయడం లక్ష్యంగా ఈ కోర్సులను తీర్చిదిద్దాలని జగన్ తెలిపారు. ఈ కోర్సులకు వర్టికల్స్ కూడా ఉండాలన్నారు. విద్యార్థి తనకు కావాల్సిన దాన్ని ఎంపిక చేసుకుని చదువుకునే అవకాశం ఉండాలన్నారు. దీనికోసం ఇప్పుడున్న ప్రతికోర్సులనూ, అందులో ప్రస్తుతం ఉన్న సబ్జెక్టులను పూర్తిగా పరిశీలించాలన్నారు. దీనికోసం ఒక బోర్డును ఏర్పాటు చేయాలని సూచించారు. అంతిమంగా మంచి ఉపాధి, ఉద్యోగావకాశాలు రాష్ట్ర విద్యార్థులకు దక్కాలన్నారు.

# టీఎస్ఆర్టీసీ విలీనంలో బిగ్ ట్విస్ట్

ఆర్టీసీ బిల్లుతో పాటు ఇతర బిల్లులను కూడా న్యాయశాఖ కార్యదర్శికి పంపించారు. గతంలో వెనక్కి పంపిన బిల్లులపై చేసిన సిఫార్సుల గురించి సైతం గవర్నర్ తమిళిసై అడిగారు. తన సిఫార్సులను పరిగణనలోకి తీసుకున్నారా లేదా నిర్ధారించాలని కోరారు. అయితే.. ఆర్టీసీ విలీనం అంశంలో ప్రధానంగా మూడు సందేహాలను గవర్నర్ తమిళిసై లేవనెత్తారు. మొదటిది ఆర్టీసీ సిబ్బంది ఉద్యోగ భద్రత కోసం ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటోంది, రెండోది ప్రభుత్వ ఉద్యోగులుగా మారిన తర్వాత వారి ట్రాన్స్‌ఫర్లు, ప్రమోషన్లకు సంబంధించిన సర్దుబాటుపై సిబ్బందికి ఎలాంటి భరోసా ఇస్తున్నారు ఇక మూడోది ఆర్టీసీకి సంబంధించిన ఆస్తులు, కేంద్రం నుంచి వస్తున్న నిధులు లాంటి విషయాల్లో ఎలాంటి నిర్ణయం తీసుకోనున్నారన్న సందేహాలను గవర్నర్ లేవనెత్తారు. వీటితో పాటు 10 అంశాలకు సంబంధించిన సిఫార్సులు కూడా చేశారు తమిళిసై. న్యాయశాఖ కార్యదర్శి ఇచ్చే సిఫార్సుల ఆధారంగానే తదుపరి చర్యలు ఉంటాయని రాజ్‌భవన్ వర్గాలు చెప్తున్నాయి. రాజకీయ స్వార్థం కోసం కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని ఆర్టీసీ ఉద్యోగులు, ప్రజలకు గవర్నర్ తమిళిసై విజ్ఞప్తి చేశారు. తాను చిత్తశుద్ధిగానే ఉన్నానని ప్రజల సంక్షేమం కోసమే ఇంత నిక్కచ్చిగా ఉంటున్నాని తమిళిసై క్లారిటీ ఇచ్చారు. అయితే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే బిల్లు ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఆమోదం పొందిన విషయం తెలిసిందే. ఆ సమయంలోనూ నాయకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. ప్రభుత్వం పంపించిన బిల్లును గవర్నర్ ఆమోదం తెలపకుండా తన దగ్గరే ఉంచుకోవటంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. ఆర్టీసీ సంఘాలు రోడ్డుకెక్కాయి కూడా. ఈ క్రమంలోనే గవర్నర్ బిల్లును ఎట్టకేలకు ఆమోదిస్తూ అసెంబ్లీకి పంపించారు. కాగా ఇప్పుడు మరో ట్విస్ట్ ఇచ్చారు. దీంతో న్యాయశాఖ నుంచి సిపార్సులు వచ్చి మళ్లీ బిల్లుపై గవర్నర్ సంతకం చేసే వరకు ఈ ప్రక్రియ ఆగిపోనుంది.

### ఆర్టీసీ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టేందుకు అనుమతించే సమయంలోనే గవర్నర్ పది సిఫార్సులు ఇవే

- ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసిన తర్వాత కూడా టీఎస్ఆర్టీసీకి చెందిన భూములు, ఆస్తుల యాజమాన్యం సంస్థ చేతిలోనే ఉండాలి. దాని అవసరాలకే వినియోగించాలి. ఈ మేరకు ప్రభుత్వం స్పష్టమైనమాట(అండర్‌టేకింగ్) ఇవ్వాలి.
- ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టానికి తగ్గట్లుగా ఆస్తుల విభజన పూర్తి చేయాలి.
- ఉమ్మడి ఏపీఎస్ఆర్టీసీ నుంచి ఉద్యోగులకు అందాల్సిన బకాయిల చెల్లింపు బాధ్యత తీసుకోవాలి.
- విలీనం తర్వాత ఆర్టీసీ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల్లానే పేస్కేల్స్, సర్వీస్ నిబంధనలు ఉండాలి. వేతనాలు, బదిలీలు, పదోన్నతులు, పదవీ విరమణ పింఛన్లు, పీఎఫ్, గ్రాట్యుటీ.. ఇలా అన్ని సదుపాయాలు కల్పించాలి.
- తీవ్రమైన ఒత్తిడి, శారీరక సమస్యలు, ఆరోగ్యపరమైన కారణాలను చూపుతూ కార్మికులు విజ్ఞప్తి చేసుకొంటే వారి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలకు అవకాశం ఉండాలి.
- ఆర్టీసీలో క్రమశిక్షణ చర్యలు చాలా కఠినంగా ఉన్నాయి. ప్రభుత్వంలో విలీనం తర్వాత ఆ చర్యలు ప్రభుత్వ ఉద్యోగుల సర్వీస్ రూల్స్ లాగానే మానవీయంగా ఉండాలి.
- ప్రభుత్వంలో విలీనం చేసుకొన్న ఉద్యోగులను వేరే శాఖలకు డిప్యూటేషన్ మీద పంపితే వారి స్థాయి, జీతం, పదోన్నతులకు రక్షణ ఉండాలి. పదోన్నతుల్లోనూ ఎలాంటి ఇబ్బంది ఉండకూడదు.
- ఒప్పంద, పొరుగుసేవల ఉద్యోగులకు రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా జీతాలు, ప్రయోజనాలు కల్పించాలి. వారి సర్వీసుకు పరిరక్షణ, పీఎఫ్‌తో పాటు అన్ని సదుపాయాలు కల్పించాలి.
- రెగ్యులర్, ఒప్పంద ఉద్యోగులకు సర్వీసులో ఉన్నంతకాలం ఆర్టీసీ ఆసుపత్రుల్లో సేవలు, ప్రభుత్వ ప్రాయోజిత చికిత్సలు, బీమా ప్రయోజనాలను నిర్దిష్ట స్థాయి వరకు ఉమ్మడిగా కల్పించాలి. రెగ్యులర్ ఉద్యోగుల కుటుంబాలనూ ప్రభుత్వ ఆరోగ్య పథకంలో చేర్చాలి.
- ఓ స్వతంత్ర సంస్థకు అప్పగించడం లేదా మరేదైనా పద్ధతిలో బస్సుల నిర్వహణ బాధ్యతను ప్రభుత్వం చేపట్టాలి. ప్రజల భద్రత కోసం బస్సుల నిర్వహణకు అయ్యే ఆర్థిక భారాన్ని భరించాలి.

# గెలుపుపై ఎవరిలెక్కలు వారివే

రగులుకుంటుంది. అక్టోబర్ చివరి నాటికల్లా నోటిఫికేషన్ వస్తుందనే అంచనాల నేపథ్యంలో పార్టీలన్నీ అస్త్రశస్త్రాలకు పదును పెడుతు గెలుపు వ్యూహాలను రచించుకుంటున్నాయి. రాష్ట్రంలో ప్రధానంగా బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ మధ్య ముక్కోణపు పోటి ఖాయమనే విశ్లేషణల నేపథ్యంలో ఆ మూడు పార్టీలు పోరుకు సంసిద్ధమవుచు ఇప్పటికే ఎన్నికల కార్యచరణ మొదలు పెట్టి మరిన్ని వ్యూహాలు, ప్రణాళికలపై దృష్టిసారించాయి. ఈ నేపథ్యంలో ఎన్నికలకు మూడు నెలల ముందు తెలంగాణలో రాజకీయ పక్షాల సన్నద్ధతను విశ్లేసిస్తే

### బీఆర్ఎస్ అస్త్రశస్త్రాలు - వ్యూహాలు

వచ్చే ఎన్నికల్లో బీఅర్ఎస్ తో సరితీగే సత్త ఏ పార్టీకి లేదని, అసలు కాంగ్రెస్ తమకు పోటీనే కాదని, తమను ఢీకొట్టే సత్తా బీజేపీకి లేదని బీఆర్ఎస్ నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నప్పటికి అదంతా పైపైకి మాత్రమేనని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తుండగా లోలోన ఆ పార్టీ కలవర పాటుకు గురవుతోందనే అభిప్రాయం వ్యక్తమవుతుంది

. ఇటు కాంగ్రెస్, అటు బీజేపీ రూపంలో ముప్పు పొంచి వుందని గ్రహించిన గులాబీ దళపతి ఏ ఒక్క అవకాశాన్ని వదులుకోకూడదని పట్టుదలతో ఉన్నారు. ఇప్పటికే రెండు పర్యాయాలు అధికారంలో ఉండడంతో ఈసారి ప్రజావ్యతిరేకత తప్పదనే అంచనాలు బీఆర్ఎస్ శ్రేణులను భయపెడుతున్నాయని సమాచారం. తేడా కొడితే అధికారం చేజారిపోతుందనే భయం ఆ పార్టీని వెంటాడుతోందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. అందుకే వీలైనన్ని తాయిళాలతో ఓటర్లను ప్రసన్నం చేసుకోవడంపై ఆ పార్టీ పూర్తి స్థాయిలో దృష్టి సారించింది. ఈ నేపద్యంలోనే ఉన్నపళంగా ఆర్టీసీ ఉద్యోగుల విలీనం, రుణమాఫీ, ఇండ్ల పంపిణీతో పాటు ఎన్నో తాయిలాలను తెర మీదకు తెచ్చిందనేది యధార్థం. ఇక పార్టీ పరంగా చూసినను క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్‌కు సానుకూల వాతావరణం కనిపించక పోవడం ఆ పార్టీ శ్రేణులను కలవరపాటుకు గురిచేస్తుంది. ముఖ్యంగా కొన్ని పథకాల్లో స్వయంగా ఎమ్మెల్యేలే అవినీతికి పాల్పడుతున్నారనే ఆరోపణలు వచ్చే ఎన్నికల్లో చేటు చేస్తుందేమోననే భయంతో బెంబేలెత్తుతున్నారని సమాచారం. అయితే సిట్టింగుల్లో పలువురికి సీట్లు దక్కడం కష్టమేననే విశ్లేషణలు ఆ పార్టీ శ్రేణుల కలవరానికి ముఖ్య కారణమనే వార్తలు గుప్పు మంటున్నాయి. మరోవైపు అభ్యర్థుల ఎంపిక కోసం ఇప్పటికే పలుమార్లు సర్వేలు నిర్వహించి వడపోతలపై గులాబీ బాస్ కేసీఆర్ దృష్టి సారించారని తెలుస్తోంది. అసంతృప్తులు పార్టీని వీడే అవకాశం ఉండడంతో ఆచితూచి వ్యవహరించేలా పావులు కదుపుతు వీలైనంత త్వరగా అభ్యర్థుల జాబితా ఖరారు చేయాలని భావిస్తున్నట్టు సమాచారం.

### అభ్యర్థుల ఎంపికపై కాంగ్రెస్ దృష్టి

రాష్ట్రం ఇచ్చిన పార్టీగా తెలంగాణ సమాజంలో కాంగ్రెస్‌కు ప్రజల్లో ఒకింత మంచి అభిప్రాయం ఉంది. ఆ ధైర్యంతోనే ఒక్క ఛాన్స్ పేరిట హస్తం పార్టీ క్షేత్ర స్థాయిలో దూసుకు పోయే వ్యూహాలకు పదను పెడుతుంది. అయితే 2018లో అభ్యర్థుల ఎంపిక విషయంలో మల్లగుల్లాలు పడిన హస్తం పార్టీ ఈసారి అలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త పడాలని భావిస్తోంది. అన్నీ పార్టీల కంటే ముందే ఈసారి అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారించి గెలుపు గుర్రాల అన్వేషణలో ఆధిస్టానం కసరత్తు చేస్తుంది. అయితే టికెట్ల విషయంలో తీవ్ర పోటీ ఉండడంతో సర్వేల ఆధారంగా ఖరారు చేయాలని ముందే ఆ పార్టీ నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించి అధిష్టానం ఇప్పటికే పలు సర్వేలు నిర్వహించగా ఇటీవలే సునీల్ కనుగోలు టీమ్ కీలక సర్వే రిపోర్టును అధిష్ఠానం చేతిలో పెట్టింది. రాష్ట్రంలోని మొత్తం 119 స్థానాల్లో 41 స్థానాలను కాంగ్రెస్ సునాయాసంగా ఖాతాలో వేసుకుంటుందని లెక్కలు తేల్చింది.

మరో 42 సీట్లో కష్టపడితే గెలవొచ్చని, మిగతా స్థానాల్లో పార్టీ బలహీనంగా ఉందని అంచనా వేసింది. ఈ నేపథ్యంలో ఆగస్టు 18 నుంచి ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరించి వాటిని స్క్రీనింగ్ కమిటీకి పంపించాలని పార్టీ నిర్ణయించింది. మరో వైపు ఇతర పార్టీల నుంచి చేరికలపై కూడా కాంగ్రెస్ దృష్టి సారించింది. తద్వారా పార్టీ బలంగా ఉందని చాటి చెప్పాలని, మరోవైపు కాంగ్రెస్ అగ్రనేతల బహిరంగ సభల ద్వారా పార్టీశ్రేణులు, క్యాడర్ లో ఉత్సాహాన్ని నింపాలని యోచిస్తోంది. ఇందుకు సంబంధించి ఇప్పటికే పలు సమావేశాలను ఖరారు చేసినట్లు సమాచారం. ఇక సందర్భం చిక్కిన ప్రతిసారి బీఆర్ఎస్ ప్రభుత్వ తీరును ఎండ గట్టడంపై కాంగ్రెస్ దృష్టి సారిస్తుంది. బీఆర్ఎస్-బీజేపి వైఫల్యాలను జనాల్లో బలంగా ప్రచారం చేయాలని ప్రయత్నిస్తోంది.

### వేగం పెంచిన బీజేపీ - గెలుపే లక్ష్యం

ఇటీవల జరిగిన కర్ణాటక ఎన్నికల ఫలితాలు, రాష్ట్ర నాయకత్వంలో మార్పు పరిణామాలతో ఒకింత స్తబ్దంగా మారిన తెలంగాణ బీజేపీ తిరిగి క్రమంగా పుంజుకుంటోంది.

వేర్వేరు కార్యక్రమాల ద్వారా జనాల్లోకి దూసుకెళ్తున్న కాషాయదళం కేడర్‌లో ఉత్సాహన్ని నింపడంపై ప్రత్యేక దృష్టిపెట్టి ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తు త్వరలోనే ప్రచారాన్ని కూడా ఉధృతం చేయాలని యోచిస్తోంది. ఈ నెల చివరిలో కేంద్ర హెూ మంత్రి అమిత్ షా కూడా తెలంగాణలో పర్యటించనున్నారు. మరోవైపు అభ్యర్థుల ఎంపికపై కూడా అధిష్ఠానం దృష్టిసారించింది. బీఆర్ఎస్, కాంగ్రెస్ మాదిరిగానే వీలైనంత త్వరగా అభ్యర్థుల జాబితాను ప్రకటించడమే లక్ష్యంగా కసరత్తులు మొదలుపెట్టింది. ఈ నెల చివరిలో లేదా వచ్చే నెల ఆరంభంలో 35-40 మంది అభ్యర్థుల పేర్లతో కూడిన జాబితా ప్రకటించే అవకాశం ఉందనే ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. ఇప్పటి వరకు అయితే పరిస్థితి ఇలా ఉన్నా అధికారమే లక్ష్యంగా ఏ పార్టీ ఏ విధంగా రేసులో దూసుకెళ్తుందో, ఎన్నికల లోపు వ్యూహ ప్రతివ్యూహాలు ఎలా ఉండబోతున్నయో అనేది మరి కొన్ని రోజులలో బయట పడనుంది.

# చంద్రయాన్-3లో కీలక ఘట్టం విజయవంతం

మధ్యాహ్నం ఒంటి గంటకు స్పేస్ క్రాఫ్ట్ నుంచి విక్రమ్ ల్యాండర్ సపరేషన్ జరిగింది. చంద్రుడి చుట్టూ పరిభ్రమించడం పూర్తి అయిపోయి ఈ రోజు నుంచి చంద్రుడిపై దిగే ప్రక్రియ మొదలైంది. ప్రొపల్షన్ మాడ్యుల్ నుంచి ల్యాండర్ మాడ్యూల్ వేరు పడింది. ఇలా విడిపోయిన విక్రమ్ ల్యాండర్ చంద్రుని గురుత్వాకర్షణ శక్తిని బట్టి క్రమంగా చంద్రుని ఉపరితలానికి దగ్గరవుతుంది. అలా ఆగస్టు 23వ తేదీన జాబిలిపై సాఫ్ట్ ల్యాండ్ అవుతుంది. అలా స్మూత్ ల్యాండ్ అయితే చంద్రయాన్-3 మిషన్ విజయవంతం అయినట్లు. నిన్న చివరి కక్ష్యలోకి ప్రవేశించిన చంద్రయాన్-3.. అక్కడి నుంచి 100 కిలోమీటర్ల దూరం వస్తుంది. సరిగ్గా మరో వారంలో చంద్రయాన్-3 చంద్రుడిని చేరుతుంది. అనుకున్నది అనుకున్నట్లు, ప్రణాళికాబద్ధంగా జరిగితే చంద్రయాన్-3 విజయవంతం అవుతుంది. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి జూలై 14న చంద్రయాన్-3ని విజయవంతంగా ప్రయోగించిన సంగతి తెలిసిందే. ఈ అంతరిక్ష నౌక ఆగస్టు 23న చంద్రుడి ఉపరితలంపై ల్యాండ్ అవనుంది. ఇప్పటికే అంతరిక్ష నౌక ఇటీవల చంద్రుడి దూరంలో మూడింట రెండు వంతుల దూరాన్ని కవర్ చేసింది. ఆగస్టు 23న చంద్రుడి ఉపరితలంపై చంద్రయాన్ ల్యాండింగ్ అయితే చరిత్ర సృష్టించినట్లే. చంద్రుడిపై చంద్రయాన్-3 సాఫ్ట్ ల్యాండింగ్‌ను నిర్ధారించడానికి వివిధ ఎలక్ట్రానిక్, మెకానికల్ సబ్‌సిస్టమ్‌లతో కూడిన నావిగేషన్ సెన్సార్లు, ప్రొపల్షన్ సిస్టమ్‌లు ఉన్నాయి. వాటితో పాటుగా రోవర్‌ను సురక్షితంగా దించడానికి టూ-వే కమ్యూనికేషన్-సంబంధిత యాంటెనాలు, ఇతర ఆన్‌బోర్డ్ ఎలక్ట్రానిక్స్ యంత్రాంగాలు ఉన్నాయి. చంద్రయాన్ ప్రధాన లక్షాలు మొదటగా సురక్షిత ల్యాండింగ్ చేయడం, చంద్రుడిపై రోవర్‌ను దించడం, ఇన్-సిటు శాస్త్రీయ ప్రయోగాలు చేయడమే. చంద్రయాన్-3 అభివృద్ధి దశ జనవరి 2020లో ప్రారంభమైంది. 2021లో ప్రయోగించాల్సి ఉంది. అయితే కోవిడ్-19 మహమ్మారి కారణంగా మిషన్ కొంత కాలం వాయిదా పడుతూ వచ్చింది. 2019లో చంద్రయాన్-2 చంద్రుని ఉపరితలంపై సాఫ్ట్ ల్యాండింగ్ సమయంలో సవాళ్లను ఎదుర్కొన్న సవాళ్లు, ప్రధాన మిషన్ విఫలమడంతో శాస్త్రవేత్తలు చంద్రయాన-3కి శ్రీకారం చుట్టారు.

# ఎట్టి పరిస్థితుల్లోనూ జగన్‌కుమరో చాన్స్ ఇవ్వొద్దు

కోనసీమ (ప్రశ్న న్యూస్) టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు హాజరయ్యారు. ఈ సభలో ఆయన ప్రసంగిస్తూ, జగన్ పాలనలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ జగన్ కు మరో చాన్స్ ఇవ్వొద్దని తెలిపారు. ఏపీ భవిష్యత్ కోసం ప్రజలు తిరగబడాల్సిన సమయం వచ్చిందని చంద్రబాబు పిలుపునిచ్చారు. జగన్ రెడ్డి ఒక అబద్ధాల పుట్ట సైకో పాలనలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయని వివరించారు. దేశంలో ధనిక సీఎం జగనే అని వెల్లడించారు. జగన్ మనిషా, మృగమా పేదలను నిలువునా దోపిడీ చేస్తున్నాడని విమర్శించారు. నిత్యావసర ధరలకు రెక్కలొచ్చాయని, విద్యుత్, ఆర్టీసీ చార్జీలు పెంచారని వెల్లడించారు. టీడీపీ అధికారంలో వస్తే విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని, విద్యుత్ చార్జీలు తగ్గిస్తే పరిశ్రమలు వస్తాయని అన్నారు. విజన్-2029 తయారు చేశానని, మీ బంగారు భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తున్నా అని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డిపైనా చంద్రబాబు విమర్శనాస్త్రాలు సంధించారు. ఇక్కడ చిల్లర జగ్గిరెడ్డి తప్ప ఎవరూ ఆనందంగా ఉండే పరిస్థితులు లేవని అన్నారు. "అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాసిన వ్యక్తి. అలాంటి వ్యక్తి ఫొటోను టిఫిన్ పేట్లలో పెట్టి అల్పాహారాలు అందించే పరిస్థితికి వచ్చారు. దళిత యువత దీన్ని ప్రశ్నించింది. అంబేద్కర్ కు అన్యాయం జరిగిందని ఆక్రోశిస్తే వారిపై దేశద్రోహం కేసు పెట్టారంటే ఈ జగ్గిరెడ్డిని ఏమనాలి? వీళ్లకు ఒక్క దళితుడైనా ఓటేస్తారా? ఇక్కడ ఒకాయన ఎమ్మెల్సీ ఉన్నాడు డ్రైవర్ ను చంపి డోర్ డెలివరీ చేస్తాడు ఆ మహా నాయకుడు. రాజమండ్రి జైలు నుంచి ఆ నాయకుడు బయటకు వస్తే ఊరేగింపుగా తీసుకెళ్లారు. వీళ్లకు దళితులపై ప్రేమ ఉందా? వీళ్లు దళిత ద్రోహులు కారా? దళితులకు ఒక్క రూపాయి అయినా ఖర్చు పెట్టారా? దళితుల కోసం మేం 27 పథకాలు తెస్తే రద్దు చేశారు. ఎస్సీ సబ్ ప్లాన్ కూడా పోయింది" అంటూ చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నానని, పదేళ్లు ప్రతిపక్ష నేతగా ఉన్నానని, తన బాధ అంతా ఏపీ గురించి, ప్రజల గురించేనని అన్నారు. జగన్ బాబాయ్ ని చంపి ఆ కేసును తనపై మోపే ప్రయత్నం చేశారని చంద్రబాబు ఆరోపించారు. జగన్ పాలనలో అందరూ మోసపోయారని తెలిపారు. అమ్మఒడిలో కోతలు పెట్టారని ఆరోపించారు. రైతులకు రూ.12,500 ఇస్తామని చెప్పి, కేంద్రం ఇచ్చే రూ.6 వేలను కూడా లెక్కేసుకుని ఇవ్వడం ద్వారా మోసం చేసిన వ్యక్తి ఈ సైకో జగన్ రెడ్డి అని విమర్శించారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక రైతులకు ఏడాదికి రూ.20 వేలు ఇస్తామని చంద్రబాబు ప్రకటించారు.

# వారిని హేళన చేస్తే కఠినంగా వ్యవహరిస్తాం

వ్యవహరిస్తామని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. గురువారం విశాఖ జనవాణి కార్యక్రమంలో దివ్యాంగులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దివ్యాంగులలో అపరిమితమైన ప్రతిభ దాగి ఉంటుందన్నారు. జనసేన ప్రభుత్వం వచ్చాక వారికి అండగా ఉంటామని, అధికారులే దివ్యాంగుల వద్దకు వెళ్లేలా చర్యలు తీసుకుంటామన్నారు. వారి ప్రతిభకు తగినట్లు ఉద్యోగ, ఉపాధి, వ్యాపార అవకాశాలు కల్పిస్తే ఉన్నతస్థాయికి వెళ్తారన్నారు. 2016 దివ్యాంగుల చట్టం సక్రమంగా అమలు చేయడంతో పాటు వారిని చులకనగా మాట్లాడినా, అపహాస్యం చేసినా శిక్షపడేలా కొత్త చట్టాలు తీసుకు వస్తామన్నారు. జనసేన ప్రభుత్వం వచ్చాక దివ్యాంగులను గుండెల్లో పెట్టి చూసుకుంటామన్నారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగే దుస్థితిని దూరం చేస్తామన్నారు. దివ్యాంగుల పట్ల సమాజం చిన్నచూపు చూస్తోందని, ప్రభుత్వాలు కూడా వివక్ష చూపిస్తున్నాయన్నారు. అంగవైకల్యం కంటికి కనిపిస్తున్నా సర్టిఫికెట్ ఇవ్వరు.. పెన్షన్ ఇవ్వరని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని దివ్యాంగులందరికీ పెన్షన్ ఇవ్వడం లేదన్నారు.

# కేసీఆర్ భూబకాసురుడు

**- కావాల్సింది కాజేయడం ఆదాయం కోసం అమ్మేయడమే కేసీఆర్ దందా అని ధ్వజం**

**- ఎకరం రూ.100 కోట్లు పలికిన చోట 33 ఎకరాలను రూ.3 కోట్లకే తీసుకున్నారని ఆరోపణ**

**- కోర్టు మొట్టికాయలు వేసినా, జనం దుమ్మెత్తిపోసినా దొరగారిలో మార్పులేదని ఎద్దేవ**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల తీవ్రఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ భూబకాసురుడని, అడిగేవారు లేరని ప్రభుత్వ భూములపై దొర ఇష్టారాజ్యం నడుస్తోందని విమర్శించారు. కావాల్సింది కాజేయడం.. ఆదాయం కోసం అమ్మేయడం ఇది కేసీఆర్ వచ్చినప్పటి నుండి నడుస్తోన్న దందా అన్నారు. తనకు నచ్చిన ధరకు కబ్జాలు చేస్తూ ప్రజలకు మాత్రం కాంపిటీషన్ పెడుతున్నారని ధ్వజమెత్తారు. జిల్లాల్లో పార్టీ కార్యాలయల పేరిట రూ.1000 కోట్ల విలువ చేసే 33.72 ఎకరాల భూములను రూ.3 కోట్లకే అప్పనంగా కొట్టేశారని ఆరోపించారు. ఎకరం రూ.100 కోట్లు పలికే కోకాపేటలో దొర గారి భారతీయ భవన్ కోసం పదకొండు ఎకరాలను రూ.3.41 కోట్లకే దోచేశారన్నారు. రూ.1,100 కోట్ల విలువ చేసే భూమిని అప్పనంగా పార్టీ కార్యాలయానికి లాక్కున్నారన్నారు. ప్రభుత్వ పనులకు పనికొచ్చే భూములన్నీ దొరగారి సొంత పార్టీ అవసరాలకు, ఆయన బినామీలకు ఉపయోగపడుతున్నాయని మండిపడ్డారు. కోర్టు మొట్టికాయలు వేసినా, జనం దుమ్మెత్తిపోసినా తుడుచుకొని వెళ్తున్నారన్నారు. ఇంత జరిగినా దొరగారిలో మార్పు లేదన్నారు. కేసీఆర్ పార్టీ కోసం రాయించుకున్న అత్యంత విలువైన కోకాపేట భూములను వెంటనే ప్రభుత్వపరం చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఎకరం రూ.100 కోట్ల లెక్కించి మీ పార్టీ ఖాతాలో మూలుగుతున్న రూ.12 వందల కోట్లలో రూ.1,100 కోట్లు ప్రభుత్వానికి చెల్లించాలన్నారు.


# రామోజీలో పుష్ప-2 హంగామా




ఇటీవల ఒరిస్సాలోని మల్కాన్‌గిరి ప్రాంతంలో కీలక షెడ్యూల్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం హైదరాబాద్ రామోజీ ఫిల్మ్‌సిటీలో చిత్రీకరణ జరుపుకుంటోంది. గత షెడ్యూల్‌లో ఫవాద్ ఫాజిల్‌తో పాటు కీలక పాత్రధారులు పోరాట సన్నివేశాలను చిత్రీకరించారు. ఎర్ర చందనం ఎగుమతి చేసే కూలీలను పట్టుకుని పుష్ప జాడ తెలుసుకునేందుకు షెకావత్ పాత్రధారి పహాద్ ఫాజిల్ కూలీ వేషం వేసి ఆ గుంపులు కలిసి పట్టుకుని సమాధానం చెప్పించే ప్రయత్నంలో బాగా వారిని తలకిందులుగా కట్టి లాఠీలతో బాదే సన్నివేశాలను చిత్రీకరించారు. దాంతో మల్కాన్‌గిరిలో చిత్రీకరణ పూర్తయింది. ఇప్పుడు 'పుష్ప-2' బృందం రామోజీ ఫిల్మ్‌సిటీకి చేరుకుంది. అక్కడి మెయిన్ సమీపంలో చిత్రీకరణ జరుగుతోంది. పుష్పరాజ్ కోసం గాలింపు జరుగుతున్నా భయపడకుండా ఎర్రచందనం దుంగలను ఓ ప్రాంతానికి చేర్చే పనిలో ఉన్నాడు పుష్పరాజ్. అడవి నుంచి తీసుకొచ్చిన చందనం దుంగలను ఓ కొండలా పేర్చిన సెట్‌లో యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఇప్పటి సినిమా షూటింగ్ 40 శాతం పూర్తయింది. సీన్ పర్ఫెక్షన్ కోసం సుకుమార్ చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారని తెలిసింది. ఇప్పటికి 40 శాతం పూర్తయింది అంటే ఈ ఏడాదిలో విడుదల లేనట్లే అనిపిస్తోంది. మిగిలిన 60 శాతం పూర్తి చేసి, నిర్మాణానంతర కార్యక్రమాలు అయ్యే సరికి సంక్రాంతి సీజన్ కూడా దాటిపోతుంది. దీని బట్టి చూస్తే ఏప్రిల్‌లో బన్ని పుట్టినరోజు సమయానికి ఈ చిత్రం విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. తొలి చిత్రం సాధించిన విజయంతో భారీ అంచనాలు పెరగడంతో అంతకుమించి అనేలా దర్శకుడు ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. రష్మిక కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.

# గుంటూరు కారంలో వేగం పెంచి దర్శకుడు

మహేష్ బాబు, దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్ లో వస్తున్న 'గుంటూరు కారం' తాజా షూటింగ్ అన్నపూర్ణ స్టూడియోలో మొదలైంది. తాజా సమాచారం ప్రకారం ఇందులో మహేష్ బాబుకి తాతగా వేస్తున్న ప్రకాష్ రాజ్ ఇల్లు, ఆఫీస్ సెట్ లో కొన్ని సన్నివేశాలు తీస్తున్నట్టుగా తెలిసింది. చాలామంది క్యారెక్టర్ నటులు ఇందులో పాల్గొంటున్నట్టు కూడా తెలిసింది. ఈ ఇల్లు సెట్ వెయ్యడానికి కూడా భారీగా ఖర్చు పెట్టిన విషయం తెలిసిందే. ఈ సన్నివేశాల్లో ప్రకాష్ రాజ్, మురళి శర్మ, వెన్నెల కిషోర్, రావు రమేష్, జయరాం, రమ్య కృష్ణ ఇలా చాలామంది ఉండొచ్చు అని అంటున్నారు. అభిమానులు ఆనందించే విషయం ఏమిటంటే ఎట్టకేలకి ఈ సినిమా షూటింగ్ మొదలైంది. ఈరోజు చాలా కాంబినేషన్ సన్నివేశాలు వుంటాయని, ఈ షూటింగ్ ఈ నెలాఖరు వరకు ఉంటుందని కూడా తెలిసింది. మహేష్ బాబు కూడా ఈ షూటింగ్ లో పాల్గొంటాడు అని కూడా యూనిట్ సభ్యుడు ఒకరు తెలిపారు. ఈ సినిమా రానున్న సంక్రాంతికి విడుదల చేస్తామని నిర్మాతలు ఎప్పుడో ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే మరి ఇప్పుడు మొదలు పెట్టి షూటింగ్ నవంబర్ కి పూర్తి చెయ్యగలరా లేదా అనే విషయం మీదే ఈ విడుదల తేదీ ఆధారపడి ఉంటుంది అని అంటున్నారు. ఈ సినిమాలో శ్రీలీల, మీనాక్షి చౌదరి కథానాయకురాళ్లుగా చేస్తున్నారు.




# జవాన్,సాలర్‌లపై భారీ అంచనాలు




'పఠాన్' 1000 కోట్ల గ్రాస్ వసూళ్లతో విమర్శల న్నింటికి చెక్ పెట్టింది. ప్రభాస్ నటించిన 'ఆదిపురుష్' ఆ వసూళ్లని బ్రేక్ చేస్తుందని అంచనాలు క్రియేట్ అయినా..అది బాక్సాఫీస్ వద్ద బోల్తాకొట్టింది.దీంతో ఈ ఏడాది 'పఠాన్' వసూళ్లే ఇప్పటివరకూ అత్యధికంగా కనిపిస్తున్నాయి. ఇప్పుడు అట్లీ దర్శకత్వం వహిస్తోన్న జవాన్ సినిమా పై భారీ అంచనాలున్నాయి. భారీ యాక్షన్ ఎంటర్ టైనర్ గా తెరకెక్కుతోంది. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలు అంచనాలు పతాక స్థాయికి చేర్చాయి. వచ్చే నెలలో సినిమా రిలీజ్ అవ్వడంతో పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. అమెరికా.. జర్మనీ, మిడిల్ ఈస్ట్ వంటి ప్రాంతాల్లో బుకింగ్స్ జోరుగా కనిపించే ఛాన్స్ ఉంది. మౌత్ టాక్ బాగుంటే తమిళం-తెలుగు వెర్షన్లు ఈ సినిమాను ఆదరించే అవకాశం ఉంది. అట్లీకి ఇంతవరకూ వైఫల్యం లేదు. చేసిన సినిమా ప్రతీది హిట్ ఖాతాలో పడ్డదే. అలాగే మరో భారీ యాక్షన్ ఎంటర్ టైనర్ 'సలార్' కూడా భారీ అంచనాల మధ్య వచ్చె నెలలో రిలీజ్ కానుంది. ఇప్పటికే ప్రచార చిత్రాలు భారీ హైప్ తీసుకొచ్చాయి. 'కేజీఎఫ్-2' తర్వాత ప్రశాంత్ నీల్ నుంచి వస్తోన్న సినిమా కావడంతో పాన్ ఇండియా వైడ్ కాక మామూలుగా లేదు. ప్రభాస్ పరాజయాల లెక్కలన్నింటిని సలార్ సరి చేస్తుందని అంచనాలున్నాయి. టాక్ బాగుంటే 'సలార్' 1000 కోట్లకు పైగా వసూళ్లు సాధిస్తుందని గెస్సింగ్ వస్తున్నాయి. ఇక విజయ్ హీరోగా లోకష్ కనగరాజ్ దర్శకత్వంలో తెరకెక్కిన 'లియో' పై కూడా భారీ అంచనాలున్నాయి. విజయ్ కి పాన్ ఇండియా మార్కెట్ లేనప్పటికీ 'విక్రమ్' తో ఫేమస్ అయిన లోకేష్ బ్రాండ్ తో మంచి టాక్ తెచ్చుకుంటే భారీ వసూళ్లు సాధిస్తుందని అంచనాలున్నాయి.


# రజనీకాంత్‌కు బ్లాక్ బస్టర్ ఇచ్చిన జైలర్



కమల్ హాసన్ విక్రమ్ సినిమా లాస్ట్ ఇయర్ వచ్చిన బ్లాక్ బస్టర్ సినిమాల్లో ఒకటి మాత్రమే కాదు కోలీవుడ్ లో వచ్చిన క్లాసిక్ సినిమాల్లో కూడా ఒకటని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. లోకేష్ కనగరాజ్ బ్రిలియంట్ డైరెక్షన్ ఏంటి అన్నది విక్రమ్‌తో చూపించాడు. సరైన హిట్ పడితే కమల్ హాసన్ బాక్సాఫీస్ రేంజ్ ఏంటన్నది విక్రమ్ చూపించింది. అయితే లేటెస్ట్ గా వచ్చిన సూపర్ స్టార్ రజినీకాంత్ జైలర్ కూడా వసూళ్లతో అదరగొట్టేస్తుంది. రజినికి కూడా జైలర్ ఒక సూపర్ కమ్ బ్యాక్ మూవీ అని చెప్పొచ్చు. అయితే కమర్షియల్ గా విక్రమ్ కలెక్షన్స్ ని జైలర్ దాటేసిందని తెలుస్తున్నా విక్రమ్ తో పోలిస్తే జైలర్ చాలా వెనుక ఉంటుందని చెప్పొచ్చు.

జైలర్ డైరెక్టర్ నెల్సన్ దిలీప్ కుమార్ కూడా తన మార్క్ డైరెక్షన్ తో సూపర్ స్టార్ ఫ్యాన్స్ అంచనాలకు తగినట్టుగా సినిమా చేశాడు. అయితే జైలర్ సినిమా రొటీన్ రెగ్యులర్ కథ.. ఫస్ట్ హాఫ్ బాగున్నా సెకండ్ హాఫ్ ఆశించిన స్థాయిలో లేదు. రజినికి ఉన్న ఫ్యాన్ బేస్ మీద సినిమా ఇలా కలెక్షన్స్ రాబడుతుంది. కమల్ కి విక్రమ్ లానే రజినికి జైలర్ అని కోలీవుడ్ ఫ్యాన్స్ చెప్పుకుంటున్నారు. విక్రమ్, జైలర్ రెండు సూపర్ హిట్ అయినందుకు ఫ్యాన్స్ సంతోషపడటంలో తప్పులేదు.

# వరుస సినిమాలతో బిజీగా మమ్ముట్టి



పాన్ ఇండియా ఇమేజ్ ఉన్న స్టార్ హీరోల్లో మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి ఒకర. ఈ ఏడాది తెలుగులో ఏజెంట్ సినిమాలో కీలక పాత్రలో మెరిశాడు మమ్ముట్టి. అయితే ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఊహించని డిజాస్టర్ టాక్ తెచ్చుకుంది. మమ్ముట్టి ఇప్పటికే గేమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న బజూకలో నటిస్తున్నాడని తెలిసిందే. డీనో డెన్నిస్ కథనందిస్తూ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రం షూటింగ్ దశలో ఉంది. ఈ సినిమా సెట్స్‌పై ఉండగానే మరో కొత్త సినిమా అప్‌డేట్ అందించి అభిమానులను ఖుషీ చేస్తున్నాడు. ఈ సారి హార్రర్ థ్రిల్లర్ జోనర్‌లో సినిమా చేస్తున్నాడు. భ్రమయుగం టైటిల్‌తో తెరకెక్కుతున్న తాజా చిత్రానికి రాహుల్ శశీంద్రన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీ షూటింగ్ షురూ అయింది. ఇదే విషయాన్ని తెలియజేస్తూ విడుదల చేసి లుక్‌లో డార్క్ షేడ్స్‌లో ఉన్న ఇల్లు కనిపిస్తుండగా.. దాని ముందు ఓ వ్యక్తి చేతిలో కాగడాను పట్టుకుని ఉన్నాడు. మమ్ముట్టి ఇప్పటికే మరో మూడు మలయాళ సినిమాలు కూడా చేస్తుండగా.. పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉన్నాయి.

బజూక చిత్రంలో గౌతమ్ వాసుదేవ్ మీనన్, టామ్గ్ ÷న్ ఛాకో, సుమిత్ నావల్, సిద్దార్థ్ భరతన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. హై బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని థియేటర్ ఆఫ్ డ్రీమ్స్ అండ్ సరిగమ బ్యానర్లపై డోల్విన్ కురియాకోస్ జిన్ వీ అబ్రహాం, విక్రం మెహ్రా, సిద్దార్థ్ ఆనంద్ కుమార్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి మిధున్ ముకుందన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రం స్టైలిష్‌గా ఉండబోతున్నట్టు ఇప్పటికే విడుదలైన లుక్‌తో తెలిసిపోతుంది.

# నన్ను నిందించడం మీకు అలవాటేగా


## - నెటిజన్ విమర్శలకు రేణు స్ట్రాంగ్ కౌంటర్



పవన్ కల్యాణ్ మాజీ భార్య రేణూ దేశాయ్ మరోసారి సోషల్ మీడియా వేదికగా వైరల్ కామెంట్స్ చేశారు. ఓ నెటిజన్ ఆమె విడాకులపై అభ్యంతరకర పోస్టు చేయగా.. రేణూ అతడికి స్ట్రాంగ్ రిప్లై ఇచ్చారు. 'నన్ను నిందించడం ద్వారా మీకు ఆనందం ఉందంటే అలాగే చేయండి. మాటలు పడడం నాకు అలవాటై పోయింది. పవన్ కల్యాణ్ వ్యతిరేకుల నుంచి నిందలు పడటం నా జీవిత లక్ష్యం అనుకుంటా..' అని రేణూ దేశాయ్ పోస్ట్ చేశారు. టీవల రేణు దేశాయ్ పవన్‌కు మద్దతిస్తూ ఓ వీడియో షేర్ చేసిన సంగతి తెలిసిందే! దీనిపై కొందరు వ్యక్తులు ఆమెను టా÷-గ్గ్÷ట్ చేసి మాట్లాడారని రేణూ అన్నారు. 'విడాకుల గురించి చెప్పినప్పుడు పవన్ కల్యాణ్ ఫ్యాన్స్ నన్ను తీవ్రంగా ద్వేషించారు. ఇప్పుడు దేశ పౌరురాలిగా ఆయనకు మద్దతుగా మాట్లాడుతుంటే ఆయన వ్యతిరేకులు నన్ను దుర్భాషలాడుతున్నారు. మొదట విడాకుల గురించి మాట్లాడి.. ఆయన వ్యతిరేకుల నుంచి డబ్బు తీసుకున్నానని ఆరోపించారు. ఇప్పుడేమో.. పవన్ అనుకూల వ్యక్తుల నుంచి నేను డబ్బు తీసుకుని ఆయనకు మద్దతిచ్చానని కామెంట్స్ చేస్తున్నారు. నా మాజీ భర్త విషయంలో అప్పుడూ, ఇప్పుడూ రెండు సందర్భాల్లోనూ నేను నిజమే మాట్లాడాను. తప్పుగా ఒక్కమాట కూడా మాట్లాడలేదు. ప్రేమలో పడినందుకు.. నిజాలుని మాట్లాడుతున్నందుకు నేను ఇలా మాటలు పడాల్సి వస్తోంది. ఇదే నా విధి రాత అయితే.. ఇలానే తిట్టండి. ఇప్పుడు ఈ పోస్ట్ విషయంలో కూడా నన్ను నిందించడం మొదలుపెట్టండి' అని అన్నారు.

# చంద్రముఖి-2కి కీరవాణి సంగీతం

ప్రస్తుతం సినిమా ఇండస్ట్రీలో అతి కొద్ది మంది సంగీత దర్శకులలో కీరవాణి మాత్రమే నెంబర్ వన్ స్థానంలో ఉంటారని చెప్పవచ్చు. తెలుగు సంగీత సాహిత్యంలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును అందుకుని బాహుబలి, ఆర్‌ఆర్‌ఆర్ లాంటి సినిమాలతో దేశ వ్యాప్తంగానే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ను కీరవాణి మంచి క్రేజ్ అందుకున్నారు. ఏకంగా ఆస్కార్ వరకు వెళ్లి తెలుగు జాతి గర్వపడేలా చేశారు. ఎలాంటి పాటనైనా సరే తనదైన శైలిలో కంపోజ్ చేసి ఆకట్టుకునే కీరవాణి మళ్లీ చాలా బిజీగా మారిపోయారు. ప్రస్తుతం కీరవాణి చంద్రముఖి 2 సినిమాతో చాలా బిజీగా ఉన్నారు. ఈ సినిమాలో రాఘవ లారెన్స్ హీరోగా నటిస్తున్న విషయం తెలిసిందే. 2005 లో వచ్చిన చంద్రముఖి సినిమాకు సీక్వెల్ గా తెరపైకి రాబోతున్న ఈ సినిమాలో కూడా మ్యూజిక్ చాలా ప్రత్యేకంగా ఉండబోతుందట. ఇప్పటికే ఒక పాటను విడుదల చేయగా దానికి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈసారి చంద్రముఖిగా కంగనా రనౌత్ కనిపించబోతోంది. అయితే ఈ సినిమాలో మొత్తంగా 10 పాటలు ఉంటాయట. ఈ మధ్యకాలంలో ఏ సినిమాకైనా సరే మూడు లేదా నాలుగు పాటలు మాత్రమే సినిమాలో కనిపిస్తున్నాయి. దర్శకులు కూడా ఎక్కువగా సాంగ్స్ సెట్ చేయడంలో పెద్దగా ఫోకస్ చేయడం లేదు. ఇక కీరవాణి టాలెంట్ కు తగ్గట్టుగా దర్శకుడు పీ వాసు చంద్రముఖి సినిమాలో అద్భుతమైన 10 పాటలను సెట్ చేస్తున్నట్లుగా తెలుస్తోంది. కీరవాణి ఎలాంటి సాంగ్ ఇచ్చిన కూడా అన్ని వర్గాల వారికి కనెక్ట్ అయ్యే విధంగా బాణీలు సమకూరుస్తూ ఉంటారు. ఇక చంద్రముఖి 2 సినిమాలో కూడా థ్రిల్లింగ్ అనిపించేలా తన ట్యూన్స్ తో ఆకట్టుకోబోతున్నట్లుగా తెలుస్తోంది. ముఖ్యంగా సినిమాలో బ్యాగ్రౌండ్ మ్యూజిక్ తోనే ఆయన భయపెట్టబోతున్నట్లు కూడా చిత్ర యూనిట్ తెలియ జేస్తోంది. ఇక ఆస్కార్ అందుకున్న తర్వాత కీరవాణి నుంచి



రాబోతున్న బి÷-గగెస్ట్ సినిమా ఇదే కావడంతో అందరిలోనూ ఈ సినిమాపై ఆసక్తి కలుగుతోంది.

# బస్సులో చంద్రబాబు ప్రయాణం

- ప్రయాణికులతో చిట్ చాట్



**తూ. గోదావరి (ప్రశ్న న్యూస్)** ఏపీలో వైసీపీ ప్రభుత్వ విధానాలకు నిరసనగా జిల్లాల్లో వరుస టూర్లు నిర్వహిస్తున్న విపక్ష టీడీపీ అధినేత చంద్రబాబు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని కొత్త పేట నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికంగా ఓ ఆర్టీసీ బస్సులో ఎక్కి ప్రయాణం చేశారు. ఈ ప్రయాణంలో బస్సులోని ప్రయాణికులతో ఆయన ముఖాముఖీ మాట్లాడారు. వారి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. దీంతో చంద్రబాబు బస్సు ప్రయాణం ప్రాధాన్యం సంతరించుకుంది. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని కొత్త పేట నియోజకవర్గంలో టీడీపీ అధినేత చంద్రబాబు భవిష్యత్తుకు గ్యారంటీ ప్రచారం నిర్వహించారు. ఇందులో స్థానికులకు టీడీపీ అధికారంలోకి వస్తే అమలు చేసే హామీల్ని స్వయంగా వివరించారు.తెలుగుదేశం ప్రభుత్వంతోనే సర్పంచ్ లకు హక్కులు, గౌరవం లభిస్తాయని చంద్రబాబు తెలిపారు. నిధుల కోసం సర్పంచ్ ల పోరాటంతో జగన్ పారిపోవాలని తెలిపారు. సర్పంచ్ ల అధికారాలు తీసేసిన ఈ ముఖ్యమంత్రి అధికారం తొలగిస్తే ఊరుకుంటాడా? అని చంద్రబాబు ప్రశ్నించారు.అనంతరం నియోజకవర్గంలోని ఆలమూరు గ్రామంలో చంద్రబాబు ఆర్టీసీ బస్సు ఎక్కారు. అప్పటికే బస్సులో ప్రయాణిస్తున్న మహిళల పక్కనే కూర్చున్నారు. భవిష్యత్ కు గ్యారెంటీ ప్రచార కార్యక్రమంలో భాగంగా బస్సులో ప్రయాణించి మహిళలతో మాట్లాడారు. భారంగా మారిన నిత్యావసర వస్తువుల ధరలు, ప్రభుత్వ పన్నుల పై మహిళలు చంద్రబాబుతో మాట్లాడుతూ తమ అవేదన వ్యక్తం చేశారు. దీంతో చంద్రబాబు వారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. చంద్రబాబుతో చిట్ చాట్ లో మహిళలు కరెంట్ బిల్లులు వేలల్లో వస్తున్నాయని ఫిర్యాదు చేశారు. అలాగే కరెంటు బిల్లులు తమకు తీవ్ర భారం గా మారాయని చెప్పారు. మహిళలకు టీడీపీ ప్రకటించిన ఉచిత బస్సు ప్రయాణం పై మహిళలు హర్షం వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ పథకాల్లో భాగం గా ప్రకటించిన మహా శక్తి పథకం లబ్ధిని మహిళలకు వివరించిన చంద్రబాబు తాము అధికారంలోకి వస్తే ఆరు పథకాల్ని కచ్చితంగా అమలు చేసి తీరుతామన్నారు.

## మ్యూజియం పేరు మార్పుపై రాహుల్ ఆగ్రహం



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్):** భారత ప్రథమ ప్రధాన మంత్రి పండిట్ జవహార్ లాల్ నెహ్రూ వారసత్వాన్ని నాశనం చేయడమే బీజేపీ వారి లక్ష్యమని కాంగ్రెస్ అగ్రనేత ఎంపీ రాహుల్ గాంధీ మండిపడ్డారు. ఢిల్లీలోని నెహ్రూ మ్యూజియం పేరు మార్పుపై రాహుల్ ఘాటుగా స్పందించారు. నెహ్రూజీ తాను చేసిన పనులను బట్టే ప్రజల్లో గుర్తింపు తెచ్చుకున్నారని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం నెహ్రూ మెమోరియల్ మ్యూజియం అండ్ లైబ్రరీ (ఎన్ఎంఎంఎల్) పేరును ప్రధానమంత్రి మ్యూజియం అండ్ లైబ్రరీగా మార్చడంపై రాహుల్ గాంధీ గురువారం స్పందించారు. నెహ్రూజీ తాను చేసిన పనులతోనే ప్రజల్లో గుర్తింపు పొందారని.. కేవలం ఆయన పేరుతోనే కాదని రాహుల్ అన్నారు. ప్రధాని మోడీ నెహ్రూ వారసత్వాన్ని నాశనం చేయడం, నిరాకరించడమనే ఏకసూత్ర అజెండాతో ముందుకెళుతున్నారని మండిపడ్డారు. నెహ్రూ వారసత్వంపై ప్రభుత్వ దాడి, అణిచివేత కొనసాగినా నెహ్రూ ఘన వారసత్వం ఉనికిలో ఉంటుందని, రాబోయే తరాలకు నెహ్రూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని స్పష్టం చేశారు.మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ విషయంలో మోడీకి ఎన్నో భయాలు, అభద్రత వంటివి ఉన్నాయని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ ట్వీట్ చేశారు. మ్యూజియం పేరు నుంచి ఎన్ను తొలగించిన ప్రధాని మోడీ పీని చేర్చారని అన్నారు. స్వాతంత్రోద్యమంలో నెహ్రూ పాత్రను మోడీ తోసిపుచ్చలేరని, దేశ ప్రజాస్వామ్య, లౌకిక విలువల పటిష్టం కోసం, శాస్త్ర సాంకేతిక పురోగమనానికి నెహ్రూ అందించిన సేవలు ఎవరూ విస్మరించలేరని జైరాం రమేష్ పేర్కొన్నారు. ప్రధాని మోడీ .. ఆయన భజనపరులు నెహ్రూ సేవలను తక్కువ చేసేందుకు చౌకబారు ప్రచారం సాగిస్తున్నారని మండిపడిన ఆయన.. అటువంటి వాటిని ప్రజలు నమ్మరని అన్నారు.

# లంచం ఇచ్చుకో.. అక్రమ నిర్మాణాలు కట్టుకో

- నోటీసులు ఇచ్చేది లేదు చర్యలు తీసుకున్నది లేదు
- పేరుకే ఒక నోటీస్.. లంచం ఇస్తే మిగతా నోటీసులు ఇచ్చేది లేదు
- లంచాల మాయలో ప్రభుత్వ అధికారులు
- చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమైన ఉన్నత అధికారులు
- బయట వైపు రంగులు వేసుకోవాలని ఉచిత సలహాలు






**సీతాఫలమండి (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ నియోజకవర్గంలోని మెట్టుగూడ డివిజన్ పరిధిలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. మామూలు ఇచ్చుకో, ఏదైనా కట్టుకో అనే విధంగా సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు భారీగా వెలుస్తున్నాయి. ఒక్కొక్క అక్రమ భవనానికి లక్షల రూపాయలు మామూళ్లు వసూలు చేస్తూ టౌన్ ప్లానింగ్ అధికారులు, న్యాక్ ఇంజనీర్లు మూడు పూలు ఆరు కాయలుగా వాళ్ళ వ్యాపారం సాగుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. లంచాలు ఇస్తే నిబంధనలు తూచ్ అంటున్నారు. గత ప్రభుత్వంలో ఎన్నడూలేని విధంగా అనుమతుల్లేని అక్రమ నిర్మాణాల నుంచి ఎక్కువ మొత్తంలో డబ్బులు తీసుకుంటున్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగం, స్థానిక కార్పొరేటర్ల కనుసన్నల్లో అనధికారిక అక్రమ నిర్మాణాలు భారీగా జరుగుతున్నాయి.

సికింద్రాబాద్ నియోజకవర్గం మెట్టుగూడపరిధిలో అనుమతులు లేకుండా భవన నిర్మాణాలు చేపడుతున్న భవన నిర్మాణదారులు ప్రభుత్వ ఆదేశాలు బేఖాతర్ చేస్తూ కోట్ల రూపాయల ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. ఇందుకు టౌన్ ప్లానింగ్ అధికారులు, న్యాక్ ఇంజనీర్లు సహకరిస్తూ అమ్యామ్యాలకు తలొగ్గి నిద్రమత్తులో అధికారులు ఉంటున్నారని స్థానిక ప్రజలు వాపోతున్నారు. మెట్టుగూడ డివిజన్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు అంతులేకుండా పోతోంది. పోస్ట్ ఆఫీస్ వీధిలో ఎలాంటి నియమ నిబంధనలు పాటించకుండా సెట్ బ్యాక్ లు అసలే లేకుండా పక్కింటి నెంబర్ 11-1-790 అక్రమ అంతస్తులు నిర్మాణం జరుగుతున్న ఇప్పటివరకు రెండు నోటీసులు జారీ చేసి లంచాలు తీసుకుని మూడో నోటీసు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణం పై గతంలో పలు పత్రికలో కథనాలు రావడంతో అప్పటి ఏసిపి ముంతాజ్ బేగం రెండు నోటీసులు జారీ చేసి భారీగా లంచాలు తీసుకొని మూడవ నోటీసు జారీ చేయకుండా అక్రమ నిర్మాణదారులతో చేతులు కలిపారని స్థానికులు మండిపడుతున్నారు. సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో అక్రమార్కులకు అడ్డుకట్ట వేసేవారే లేకుండా పోయారు. ఏ వీధిలో చూసినా రోడ్లను కబ్జా చేస్తూ.పార్కింగ్‌కు సెల్లార్లను వదిలేయకుండా, బాల్కనీలను పెంచి బహుళ అంతస్థులు నిర్మిస్తున్నారు. అనుమతులు ఒకదానికి తీసుకుంటూ నిర్మాణాలు మరో విధంగా చేపడుతున్నారని స్థానిక ప్రజలు అంటున్నారు. ఇంతజరుగుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు, నార్త్ జోన్ జోనల్ కమిషనర్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికీ టౌన్ ప్లానింగ్ అధికారులు, జోనల్ కమిషనర్, ముడుపులు తీసుకుని అధికారులు కార్యాలయాలకే పరిమితం అవుతున్నారని ప్రజలు వాపోతున్నారు. సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారుల బాధ్యతారాహిత్యంతో అక్రమ కట్టడాలు కొనసాగుతూనే ఉన్నాయి. న్యాక్ ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో అక్రమ కట్టడాలను గుర్తించాల్సింది పోయి తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడంతో పలు అనుమానాలకు తావిస్తోంది. మెట్టుగూడ డివిజన్ పరిధిలో ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి అక్రమార్కులు అక్రమ సెల్లార్లు, అక్రమ అంతస్తులు, ఏకంగా 6 అంతస్థులు భవన నిర్మాణాలు చేపడుతున్నారు. కొందరు అక్రమార్కులు 2 అంతస్తులకే అనుమతి తీసుకొని 5 నుంచి 6 అంతస్థుల భవనాలను నిర్మిస్తున్నారు. ఈ విధంగా తప్పుడు అనుమతులతో ప్రభుత్వ ఖజానాకు కోట్ల రూపాయలు గండి కొడుతున్న వారిపై చర్యలు తీసుకోవాల్సిన ఉన్నత అధికారులు ముడుపులు దిగమింగి నిద్ర మత్తులో తూగుతున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు లోనై, మామూళ్లకు అలవాటు పడే అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. కొందరు రోడ్ల స్థలాలను,సెల్లార్స్ వదిలేయకుండా బహుళ అంతస్తుల నిర్మాణం చేపట్టి యథేచ్ఛగా కోట్ల రూపాయలను దిగమింగుతున్నారు.ఇప్పటికైనా జిహెచ్ఎంసి కమిషనర్, ఉన్నతాధికారులు అక్రమ నిర్మాణాలపై కొరడా ఝుళిపించాంచి అవినీతి అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోట్ల రూపాయల ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అవినీతి అధికారులపై భరతం పట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## మళ్లీ తెలంగాణలో వానలు

**హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్):** తెలుగు రాష్ట్రాలకు మళ్లీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది.. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో రేపు, ఎల్లుండి ఉరుములు, మెరుపులతో కూడాన వానలు పడే అవకాశముంది.. తెలంగాణకు ఎల్లో అలెర్టు కూడా జారీ చేసింది. అలాగే రానున్న రెండు రోజులు రాష్ట్రంలో తేలిపాటి నుంచి మోస్తరు వానలు పడే అవకాశం ఉందని ప్రకటించింది. రాష్ట్ర రాజధాని భాగ్యనగరంలో కూడా చిరు జల్లులు పడే అవకాశం ఉందట.బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం కారణంగా వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, యాదాద్రి-భువనగిరి, సిద్దిపేట, నల్లగొండ జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. అటు ఏపీలోను ఉపరితల ఆవర్తనం కారణంగా వర్షాలు కురిస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా ఉత్తర ఆంధ్ర, కోస్తా జిల్లాల్లో వానలు పడొచ్చని అంచనా వేసింది.పంజాబ్‌లో వర్ష బీభత్సం కొనసాగుతోంది.

భారీ వర్షాలకు తోడు ఎగువన ఉన్న డ్యామ్ ల నుంచి అదనపు నీటిని విడుదల చేయడంతో రాష్ట్రంలోని అనేక ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి. పంజాబ్‌లోని హోషియార్‌పూర్, గురుదాస్‌పూర్, రూప్‌నగర్ జిల్లాల్లోని వరద బాధిత ప్రాంతాల్లో రెస్క్యూ ఆపరేషన్‌ల కోసం నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, ఆర్మీ, బీఎస్ఎఫ్ బృందాలు చర్యలు చేపట్టాయి. భాక్రా, పాంగ్ డ్యాంల నుంచి అదనపు నీటిని విడుదల చేయడంతో ఈ మూడు జిల్లాల్లోని పెద్ద ప్రాంతాలు ముంపునకు గురయ్యాయని అధికారులు తెలిపారు. డ్యామ్‌ల రిజర్వాయర్ల నుంచి నీటిని విడుదల చేయడంతో బియాస్, సట్లెజ్ నదుల్లో నీటిమట్టం క్రమంగా పెరిగింది..


# ధరణి తరహాలో బోయిన్పల్లి మార్కెట్లో బయటపడ్డ నిజాలు

- "బోయిన్పల్లి మార్కెట్లో ఓటర్లు ఎక్కడా,హైరాణ పడుతున్న ఆశావాహులు.
- కొత్త,పాత ప్యానెల్లకి చుక్కలు చూపిస్తున్న ఓటర్లు.
- మార్కెట్లో మాయమైన లైసెన్స్
- హోల్డ ర్స్, ఫిఫ్టీ పర్సెంట్ షేర్తో తెరమీదకు వచ్చిన అసలు నిజాలు.
- 159 లో అసలెంత, నకిలీ ఎంత? చోద్యం చూస్తున్న యార్డు అధికారులు.
- అన్ని అమ్మి సొమ్ము చేసుకుంది
- ఎవరు? ఎలక్షన్స్ంటూ సైలెంట్గా వచ్చింది ఎవరు?
-1979 నుంచి ఎన్నికలు జరిగిన దాఖలాలు లేవు,కీలక పదవులు కొందరినే వరించింది.
- బోయిన్పల్లి మార్కెట్లో నూటికి ఇరవై అసలు ?ఎనభై శాతం నకిలీ ?నిజమైన అర్హులుఉన్నారా. ?
- మార్కెట్లో సంబంధం లేనివారే సంపాదనే ధ్యేయంగా వ్యాపారం"




కంటోన్మెంట్ ( ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ 1979 లో రిజిస్ట్రేషన్ జరిగింది .అప్పట్లో పెద్దలు సోమ గోవింద్ రెడ్డి, తలసాని వెంకటేష్ యాదవ్ పలువురు నిజాయితీ,నిష్పక్షికంగావ్యవహ రిస్తు పదిమందికి ఉపయోగ పడే నిర్ణయాలు తీసుకునే వాళ్ళు.అదే విధంగా ఆరోజుల్లో ట్రైడర్స్ తక్కువ, సమస్యలు కూడా తక్కువే , అలా కొన్నా ళ్ళుగా అసోసియేషన్ సాఫీగా కొనసాగింది.2021 డిసెంబర్ 20 న మోండా మార్కెట్ నుంచి విడిపోయిన తర్వాత బోయిన్ పల్లి మార్కెట్ యార్డు గా ఆవిర్భావించి, వ్యాపారం కొనసాగించారు కమిషన్ ఏజెంట్లు.మధ్యలో ఎన్నికల ప్రస్థానం రావడంతో బోయిన్పల్లి మార్కెట్లో ఎన్నికల హడావుడి మొదలైంది.అదికూ డా ఎక్కువరోజులుగడవకముందే,స్వాతంత్ర్యంగా(యూనానామ్స్) పలువురిని ఎన్నుకున్నారు. అప్పుడు కూడా ఎన్నికలు "తుస్స్, యూనానామ్స్ జై" కానీ అప్పట్లో అల్లోట్మెంట్ అయిన లైసెన్స్ హోల్డర్స్ ఉండేవారు.ప్రస్తుతం డాక్టర్.బి.ఆర్.అంబే ద్కర్ కూరగాయల మార్కెట్ యార్డు లో వింత వింత విష యాలు బహిర్గతం అవుతు న్నాయంటే పరిస్థితి ఏ విధంగా దాపురించిందో అర్థం అవుతుంది.అసలు సికింద్రాబాద్ మార్కెట్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ లో మెంబర్ల సంఖ్య అసలు ఎంత? వారి వివరాలు ఎక్కడా ? ఈ రెండు అంశాలే ఎన్నికల బరిలో ఉన్న ఆశావాహులను గందర గోళానిగి సృష్టిస్తుంది.అసలు విషయం ఏమిటంటే మార్కెట్ లైసెన్స్ కల్గిన లబ్ధిదారులు ఆరోగ్యరీత్యా,డబ్బుఆశకు, అప్పులపాలై పలు కారణాల వల్ల అమ్ముకోవడానికి వీలులేని దుకాణాన్ని ఇతరులకువిక్రయిం చి చేతులు దులుపుకున్నారు. గత పదేళ్లుగా బోయిన్పల్లి మార్కెట్లో నూటికి ఎనభై శాతం షాపులు అమ్ముకుంటుంటే యార్డు అధికారులు మాత్రం సందట్లో సడేమియా లా మాకేంటి లాభం అంటూ అందినకాడికి దోచుకున్నారు. సిగ్గు లేని మార్కెట్ శాఖలో గొప్పగా "విజిలెన్స్ విభాగం"ఉందంటు డాబాలకుపోతున్నారు తెలంగాణ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ "ఛీ ఛీ ఛీ"ఒక పక్క శాఖలో ఇంత పెద్ద అవినీతి దందా జోరుగా సాగుతున్న నేపథ్యం లో చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చేతులు చాపడం నిజానికి ప్రభుత్వం సిగ్గుపడా ల్సిందే.రాష్ట్రం సాధించుకు న్నాక వ్యవసాయ శాఖ లో అవినీతి అందనంత ఎత్తులో ఎగురుతూ అందరిలో నవ్వుల పాలు చేస్తుంది.నాణానికి ఒకవై పు అధికారులు అయితేమరోవై పు ట్రైడర్స్.కమీషన్ ఏజెంట్లు కహానీలు అంతా ఇంతా కాదయా.గత కొన్ని రోజులుగా బోయిన్పల్లి మార్కెట్లో అసోసియేషన్ ఎన్నికల వాతావరణం నెలకొంది.కమీషన్ ఏజెంట్లు గ్రూపులుగా విడిపోయి చాపకింద నీరులా ప్రవేశించి అసోసియేషన్ సభ్యులను ప్రసన్నం చేసుకుంటూ వారి ఎజెండా తో దూసుకుపోతున్నారు.అసలు విషయం ఏమిటంటే నిజమైన లబ్దిదారులు వారికి కేటాయించిన దుకాణం ఇతరులకు విక్రయించగా, కొనుగోలు చేసిన వాళ్ళు అసోసియేషన్ లో మాకు స్థానం, ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేస్తు న్నారు. ఎందుకంటే లైసెన్స్ కల్గిన వ్యక్తి మాకు అమ్మేసి తాను మాత్రం మార్కెట్ కి రాక స్థానిక సమస్యలు పట్ల అవగాహన లేక, వచ్చిన డబ్బులతో ఆనంద డోలీలో ఊరెగుతు న్నాడు.అలాంటి వారికి అసోసియేషన్లో ఓటు హక్కును కల్పిస్తే మరి మేము సినిమా చూడాలా ? అంటూనిలదీస్తున్నారు నూటికి ఎనభై శాతం షాపులను కొనుగోలు చేసిన వ్యక్తులు.ఈ లొల్లి మార్కెట్లో హాట్ టాపిక్ గా మారడానికి కారణం నూతనంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నప్యానెల్ కమిటీ చదరంగం.చట్టప్రకారం లైసెన్స్ కల్గిన వ్యక్తులేఓటు హక్కు వినియోగించుకోవాలి, మిగితా వాళ్ళు అర్హులు కారు అని తేల్చేస్తున్నారు నిపుణులు.ఉదాహరణకు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన "ధరణి యాప్"లో వ్యవసాయ భూములు, వ్యవసాయేతర ఆస్తులు రెవిన్యూ రికార్డులో ఎవరైతే ఉంటారో వారే ఆ చిరాస్థి కి అర్హులు.అంతేగానీ కబ్జా కాలంలో మరో వ్యక్తి ఉంటే ఆ వ్యక్తికి సంబంధం లేదు.అలాగే వ్యవసాయ మార్కెటింగ్ చట్టంలో ఒకరికి కేటాయించిన దుకాణం వారే నియమనిబంధ నలకు లోబడి వ్యాపార లావాదేవీలు నిర్వహించాలి, లేని యెడల తిరిగి కమిటీ కి అప్పజెప్పాలి.కానీ తెలంగాణ వ్యవసాయ చట్టం1966,తుగం లో తొక్కి వ్యాపారంనిర్వహిస్తే చట్టరీత్యా నేరం.అలాంటి వారి ని ఎవరైనా ప్రోత్సాహిస్తే వారు కూడా నేరంలో భాగస్వామ్య లు.ఒకవేళ నిద్రావస్థలో ఉన్న మార్కెటింగ్ శాఖ నిద్రలేస్తే ఉన్నది పోతుంది,లేని సమస్య లకు దగ్గరవుతారు.ఏదేమైనా బోయిన్పల్లి మార్కెట్లో రేపు జరగబోయే ఎన్నికల్లో ఎన్ని సిత్రాలు చూడాలో, అసలు రేపు జరగబోయే ఎన్నికల్లో నిజమైన అర్హులు పాల్గొంటారా ? లేక డబ్బు మధం ఎక్కి డబ్బాలు కొడుతారోచి చూడాల్సిందే.ఎవరిని ఏవిధం గా ప్రామాణికంగా తీసుకోవాలో మాకు తెలుసులే అంటున్నారు

సీనియర్లు.మరోఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ఎప్పు డూ మార్కెట్ వైపు తొంగిచూడ ని వ్యక్తులురేపు జరగబోయే ఎన్నికల్లో కీలక పాత్రపోషించి డం అందరిలో చర్చగా మారిం ది.జరిగే అసోసియేషన్ ఎన్నిక లు ఎవరికి లాభం ? ఎవరికి నష్టం? భవిష్యత్తే తెలుస్తోంది.అప్పటి దాకా మౌనమే శరణ్యం..




Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588

2లో